ఆరోగ్యమందిరము
గవర్నరుపేట, బెజవాడ.
ఇచ్చట రోగులు నివసించుటకు చక్కని వసతులున్నవి. శ్రీ విష్ణుగర్భ డా. ఆచంట లక్ష్మీపతిగారు ఈ నెల 26 గురువారము మొదలు 29 ఆదివారము వరకు బెజవాడలో సంజీ రోగులను పరీక్షించి సలహా ఇచ్చెదరు.
సర్వాధికారి.

ఆంధ్రపత్రిక.

316160

The Andhra Patrika, Madras.} Regd No. 1118. Vol. 33 FRIDAY 20th September 1946 No. 146 వెల ఒకఅణా {Founder: K.Nageswara Rao

లారీ టైర్లు
పెద్ద మొత్తాలలో లారీ టైర్లు (సైజు 32 × 6) మిలిటరీవారిచే బహు కొద్దిగా ఉపయోగింపబడినవి, 25% 10 చొప్పున లాట్లుగా అమ్మబడుచున్నవి.
వివరములకు:
టైర్ సేల్సు, 8, కోట్సు రోడ్డు, త్యాగరాయనగర్, మదరాసు.

"స్వాతంత్ర్యసంపాదనకు ఆత్మార్పణం చేస్తామని శపథంచేయండి"

గాంధిజయంతి జరుపవలసిన తీరును వివరిస్తూ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: "భారత స్వాతంత్ర్య మహోద్యమమునకును, మానవ స్వాతంత్ర్యమునకు మహాత్ముడు జీవితము నర్పించియున్నాడు. కనుక గాంధిజయంతినాడు ఈ మహోద్యమములకు మన జీవితముల నర్పించుదున్నట్లు మనము ప్రతిజ్ఞ గైకొనవలెను. ఆయనకు అత్యంత ప్రియమైన నిర్మాణ కార్యక్రమమును చేపట్టిమన మీపని చేయవలెను.' అని గాంధిజయంతి సందర్భమున కాంగ్రెసు వాదులకు ఆదేశ మంపుచు పండిత జవహర్‌లాల్ నెహ్రూ గారు చెప్పుచున్నారు.

అనేక సంవత్సరములనుండి గాంధిజయంతినాడు మనము నిర్మాణకార్యక్రమమును తీవ్రముగ కొనసాగించియుంటిమని భారతస్వాతంత్ర్య సాధనకు ఆత్మార్పణము గావించు ప్రతిజ్ఞగైకొనియుంటిమని నెహ్రూ పండితుడు చెప్పుచు ఇట్లనుచున్నాడు: "ఉన్నతాదర్శములపైనను, మానవస్వాతంత్ర్యముపైనను మనదృష్టులు లగ్నముచేసి, మనలను ఉత్సాహపరిచిన మహానాయకుడు గాంధియెడల మనప్రేమాతిశయమును గౌరవమును చెల్లించుట గాంధిజయంతి ఉత్సవసమయమునపరిపాటియైనది. సాధారణముగా రాయకీయములలో పాల్గొనువారు అనేక క్షుద్రవిషయములలో తగుల్కొని ఆ ఉన్నతాదర్శములను మరచుచుందురు. ప్రధాన విషయములలో రాజీపడుచుందురు. కాని, త్రోవ దప్పినప్పుడు మనలను సరియైన మార్గములో పెట్టుటకును, భారతదేశము యేఉన్నతాదర్శములకు నడుముకట్టి నిల్వవలెనో

(2-వ పేజీ చూడుడు)



ఇండియాలో బ్రిటిష్ హైకమిషనర్: టెరెన్స్‌షాన్ నియామకం

బ్రిటిష్ ప్రభుత్వ అధికార ప్రకటన

బ్రిటన్ - భారతదేశ సంబంధాలలో కొత్తఘట్టం

లండన్, సెప్టెంబరు 18: బ్రిటిష్ హైకమీషనర్ నియామకానికి సంబంధించిన అధికార ప్రకటన జరిగింది. ప్రస్తుతం బీరూట్‌లో బ్రిటిష్ రాయబారిగా పనిచేస్తున్న టెరెన్స్ షాన్‌ను భారతదేశంలో బ్రిటిష్ హైకమిషనర్‌గా నియమించారు. బ్రిటన్ - భారతదేశ రాజకీయ సంబంధాలలో ఈ నియామకం చరిత్రాత్మకమైన విషయం. ఈవిధంగా బ్రిటిష్ హైకమిషనర్‌ను నియమించడం ఇదే మొదటిసారి.

భారతదేశానికి స్వాతంత్ర్యంరాగానే, బ్రిటన్ భారతదేశ సంబంధాలలో చాలా పెద్ద మార్పులు రావలసివుంటుందనీ, బ్రిటిషు హైకమిషనర్‌ను నియమించడం ఈ మార్పులలో మొదటిదనీ రాయిటర్ రాజకీయవిలేఖరి వ్రాస్తున్నాడు.

మిగతా అధినివేశ రాజ్యాలలో బ్రిటిషు హైకమిషనర్లు ఏ బాధ్యతలను నిర్వహిస్తున్నారో టెరెన్స్ షాన్ కూడా భారతదేశంలో అవే బాధ్యతలను నిర్వహిస్తుంటాడనీ, భారతదేశంలో ముస్తుందు రానున్న రాజ్యాంగ పరిస్థితులకు అనుగుణంగా ఈ బాధ్యతలు మారుతుంటవనీ కూడా ఇదేవిలేఖరి తెలియజేస్తున్నాడు. భారతదేశంలో గవర్నరు జనరల్ చూసుకునే వ్యవహారాలుతప్ప, మిగతా వ్యవహా

2 వ పేజీ చూడుడు.

భారతసమస్య

బ్రిటిష్ కాన్సర్వేటివ్ పార్టీ సభ తీర్మానం

లండను, సెప్టెంబరు 18: అక్టోబరునెల మొదటివారంలో బ్రిటిషు కాన్సర్వేటివ్ పార్టీ వార్షిక సమావేశం బ్లాక్‌పూల్‌లో జరుగుతుంది. భారతదేశం విషయంలో తాము అనుసరించే విధానాన్ని స్పష్టీకరిస్తూ ఒక తీర్మానాన్ని తయారు చేశారు. దీన్ని బ్లాక్‌పూల్ సభలో చర్చిస్తారు.

టోరీవర్గ ప్రముఖుడు ఎరల్ వింటర్టన్ - బ్రిటిష్ డైహార్డులలో ఒకడు-ఈ తీర్మానాన్ని సభలో ప్రతిపాదిస్తాడని తెలుస్తున్నది. తీర్మానంలోని అంశాలు "భారతీయులు బ్రిటిష్‌కామన్వెల్తులోనే వుంటూ స్వపరిపాలనాధికారాన్ని పొందేటట్లు చేయడానికి కృషిజరుపుతూనే వుంటాము. మిగతా అధినివేశాలు అనుభవించే హక్కులను, స్వేచ్ఛను భారతీయులూ అనుభవించవచ్చు. కాని, భారత రాజకీయ సమస్యా పరిష్కారం విషయంలో మైనారిటీవర్గాల హక్కులకు, స్వదేశ సంస్థానాల హక్కులకు తగినరక్షణలను ఏర్పాటుచేయడం పార్లమెంటువిధి."

భారతదేశానికి అధినివేశ ప్రతిపత్తి వుండవలెనా, సంపూర్ణస్వాతంత్ర్యమే వుండవలెనా అనేవిషయంలో బ్రిటిష్ కార్మికప్రభుత్వం తనవైఖరిని ఇదివరకే స్పష్టపరచివున్నది.

వజీర్‌స్థాన్ ప్రజలపై విమానదాడి

పూర్వాపరాలను వివరిస్తూ ప్రభుత్వప్రకటన

ప్రత్యేకమనిషిద్వారా సరిహద్దు నాయకులకు పండిట్ నెహ్రూ లేఖలు

పెషావరు, సెప్టెంబరు 18: పండిత జవహర్‌లాల్ నెహ్రూగారివద్దనుండి నీళ్లు తేసిన రెండులేఖలు ఒకటి ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖాన్‌గారికి, మరియొకటి సరిహద్దు రాష్ట్రప్రధాని డా॥ ఖాన్ సాహెబుగారికి ప్రత్యేకవార్తాహరునిద్వారా అందజేయబడినవి. లేఖలలోని విషయము రహస్యముగా నుంచబడుచున్నది.

సర్దార్ ఔరంగ్‌జేబ్ ఎస్టేటు కార్మికులవారి శిక్షణ కేంద్రములో ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖాన్‌గారిని కలిసికొనుటకు సరిహద్దు రాష్ట్రమంత్రులందరు నేడు వెళ్లిరి. అచ్చట ముఖ్యమైనచర్చలు జరుగుచున్నవని చెప్పుచున్నారు. అ. ప్రె.

కమ్యూనిస్టుపార్టీని నిషేధించడానికి ఆలోచనలు జరుగుతూ ఉన్నట్లు శ్రీ పి. సి. జోషి ప్రకటన

బొంబాయి, సెప్టెంబరు 18: భారతదేశ కమ్యూనిస్టుపార్టీపై సాధారణ కార్యదర్శి పి. సి. జోషి ఈరోజున "నమ్మకమయిన వర్తమానము" అనే శీర్షికతో ఒక ప్రకటనము చేసినాడు. ఆప్రకటనలోని ముఖ్యాంశాలు. యు. పి. మంత్రివర్గమువారు యూపద్భారత కమ్యూనిస్టుపార్టీచర్య తీసుకొని ఆ పార్టీని నిషేధించవలసిందని పండిత జవాహర్‌లాల్ నెహ్రూతో చెప్పినట్లున్నూ అందుకు నెహ్రూపండితుడు యూపద్భారత దేశములో చర్య వెంటనే తీసుకోడానికి అంగీకరించనట్లున్నూ ఆ యూ రాష్ట్రీయ మంత్రివర్గాలవారు వారి ఇష్టముచబ్బినట్లు చేయవచ్చునని చెప్పినట్లున్నూ తెలుస్తున్నది. అందువల్ల పార్టీని నిషేధిస్తారనే భయము ఇంకా ఉందనిన్నీ వెంటనే దేశాభిమానము కలవారు అందరున్నూ పూనుకొంటేతప్ప ఈభయము తీరదు అనిన్నీ జోషి ప్రకటనములో ఉంది.

స్టేట్‌కౌన్సిలు పొడిగింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: ప్రస్తుత స్టేట్‌కౌన్సిలు జీవితమును 1946 సం॥ నవంబరు 1 తేదీనుండి ఒక సంవత్సరము పొడిగింప గవర్నరుజనరలు నిశ్చయించెనని ఒక ప్రభుత్వప్రకటన తెలుపుచున్నది. అ. ప్రె.

ఆహార పరిస్థితులు

శ్రీ రాజేంద్రప్రసాద్ బ్రాడ్‌కాస్టు

న్యూ ఢిల్లీ, సెప్టెంబరు 18: ఇండియా ప్రభుత్వ ఆహారశాఖ సభ్యుడు డా॥ రాజేంద్రప్రసాద్‌గారు సోమవారం సాయంత్రము ఆహార పరిస్థితులను గూర్చి బ్రాడ్‌కాస్టు ఉపన్యాసము గావించునని తెలియుచున్నది. అ. ప్రె.

సర్దార్ పటేల్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: సర్దార్ పటేలు నేడు బిల్లాభవనమును వదలి ఔరంగజేబురోడ్డు ఒకటవనంబరు గృహములో నివాసమేర్పరుచుకొనెను.

'కదుళ్లతో అమెరికాను ఓడించెదను'

అమెరికన్ సేనాపతికి మహాత్ముడుచెప్పినమాటలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: 'త్వరలో మీరు మీదేశము వెళ్లనుండుటచే ఈచిన్న కదుళ్లతో గాంధి అమెరికాను ఓడించబోవుచున్నాడు' అని అమెరికనులకు చెప్పుడు అని ప్రార్థనలకు పూర్వము తన్ను చూడవచ్చిన అమెరికన్ సేనాపతితో తానన్నట్లు నేటి సాయంకాల ప్రార్థనసభలో మహాత్ముడు వెల్లడించెను. అమెరికను సేనాపతి పొట్ట చక్కలగునట్లు నవ్వెను. ఐనను ఎవరికి అవసరమైన దానిని వారు తయారు చేసికొనుట అవసరమని ఆయన గ్రహించెను. మిల్లుల సహాయము లేకుండా యెవరి అవసరములకు కావలసినదానిని వారు తయారు చేసికొన్నప్పుడు విజయము కలుగునని మహాత్ముడు చెప్పుచు విదేశీ గుడ్డలపై ఆధారపడుట అవివేకమని, ప్రకృతికి విరుద్ధమని చెప్పెను. సోమరితనమును ఆయన తీవ్రముగా నిరసించి చరఖావల్ల స్వాతంత్ర్యము వచ్చునని ఉద్ఘాటించెను.

ఇండోనీషియన్లతో పరిష్కారమే

ప్రతినిధివర్గ ప్రధాన కర్తవ్యం

బటేవియా, సెప్టెంబర్ 18: తూర్పు ఇండియా దీవుల భవిష్యత్తు విషయమై ప్రారంభమైన సమాలోచనలలో వాలుగు మాసాలవాడు ఏర్పడిన ప్రతిష్టంభనను సడలించే నిమిత్తం, ఇండోనీషియా రిపబ్లిక్‌తో సంప్రతింపులు జరిపేందుకు నియమింపబడిన డచ్చి ప్రతినిధివర్గ సభ్యులు ముగ్గురూ నేడు కామాజోరాన్ చేరారు. జావాలోని రిపబ్లికనులతో పరిష్కారానికి రావడమే ఈ ప్రతినిధి వర్గంవారి ప్రధాన కర్తవ్యమనీ, డచ్చి తూర్పు ఇండియా దీవులన్నిటికీ ఒక కొత్త పరిపాలనా విధానాన్ని తయారు చేయడం కూడా వీరి విధి అనీ, వీరిద్వారా డచ్చి అధికారులు ఇండోనీషియా రిపబ్లికనులతో తిరిగి సంప్రతింపులు ప్రారంభించడానికి ఇది చాలా మంచి తరుణమనీ డచ్చి ప్రభుత్వ సముద్రాంతర ప్రదేశాలశాఖామంత్రి జాంక్మన్ ఒక సంభాషణలో తెలియజేశాడు.

"సంప్రతింపుల సంఘంలో సంస్థాన ప్రజలకు ప్రాతినిధ్యం ఉండాలి"

సంస్థాన ప్రజామండలి తీర్మానాలు

తాత్కాలికాధ్యక్షులుగా పట్టాభి నియామకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: అ. భా. సంస్థాన ప్రజామండలి స్థాయిసంఘ సభ్యులు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన నేడు సమావేశమై నాలుగు ప్రధానమైన తీర్మానాలు చేశారు.

సంప్రతింపుల సంఘంలో సంస్థాన ప్రజలకు ప్రాతినిధ్య ముండవలెనని పునరుద్ఘాటిస్తూ స్థాయిసంఘము ఇలా తీర్మానించింది:

సంప్రతింపుల సంఘంలో సంస్థాన ప్రజా ప్రతినిధులను నియమించ నందుకు స్థాయిసంఘము చాలా విచారిస్తున్నది.

అమాత్యదౌత్యము కావించిన ప్రకటనను బట్టికూడా ప్రజాప్రతినిధులను ఈ సంఘంలో అగత్యంగా చేర్చుకోవలసి ఉంటుందని మా అభిప్రాయము. వారిప్రకటనలో ఇలా ఉన్నది: "బ్రిటిషు ఇండియాకు ఇచ్చిన పద్ధతినే సంస్థానాలకు కూడా రాజ్యాంగ పరిషత్తులో తగిన ప్రాతినిధ్య మివ్వవలెనని మా ఉద్దేశ్యము; ఈ పద్ధతిన లెక్కకట్టి చూచినట్లయితే సంస్థాన ప్రతినిధులసంఖ్య 99 కి మించదు. సంస్థాన ప్రతినిధులను ఏ పద్ధతిన ఏరుకొనవలసినదీ, సంప్రతింపులుజరిపి నిర్ణయించుకోవలసి ఉంటుంది. ప్రాథమిక దశలో సంస్థానాల తరపున ప్రతినిధిగా వ్యవహరించగల ఒక సంప్రతింపుల సంఘం నియమించబడవలయును."

(2-వ పేజీ చూడుడు.)

రామపాదసాగర్ హైద్రాబాద్ ఆక్షేపణ సహేతుకం కాదు

విచారణసంఘ నిర్ణయం

మదరాసు, సెప్టెంబరు 19: రామపాదసాగరం ప్రాజెక్టు నిర్మాణం జరిగితే తమ హక్కులకు భంగం కలుగుతుందని హైదరాబాద్ ప్రభుత్వంవారు ఆక్షేపణ తెలిపారు. అందువల్ల భారత ప్రభుత్వంవారు ఇద్దరు ఇరిగేషను ఇంజనీర్లను ఈ విషయమై విచారించి నిర్ణయం ఇవ్వవలసిందని నియమించారు. వారితో పాటు మద్రాసు ఇరిగేషను చీఫ్ ఇంజనీరు, హైదరాబాద్ ఇంజనీరు గూడా వెళ్లారు. ఆ విచారణ సంఘంవారు తమ నిర్ణయాన్ని ఈక్రింది విధంగా ఇచ్చారని రూఢిగా తెలుస్తోంది.

1. ఒక గూడెందగ్గర బ్యాగ్గమ్ములు మునిగిపోతాయన్నది నిలవనేరదు. ఎందుచేతనంటే ప్రాజెక్టుగట్లు ఆ ప్రదేశానికి చాలాదూరాన ఉన్నవి.

2. మరోప్రాంతంవద్ద 60 ఏళ్ళతర్వాత బ్యాగ్గములు త్రవ్వవలసి ఉంటుందన్న ఆక్షేపణగూడా ప్రస్తుత అవసరానికి అభ్యంతరం కారాదు. కావలిస్తే పరిహారం అడిగి పుచ్చుకోవచ్చు.

(3) మధ్య, మూగాకాల ప్రభుత్వంవారు హక్కు కోరవచ్చునన్నది. ఇంతవరకు వారు ఎల్లాంటి హక్కు నీటిమీద అడగలేదు. ముందు అడిగితే మద్రాసు, హైదరాబాద్ లకు పంపకం అయ్యి మిగిలిఉన్న జలాలను ఎల్లా వీలుగా ఉంటే అల్లా పంపకం చేసుకోవచ్చు.

(4) పై ఆక్షేపణలు నిలిచెవి కానందువల్ల ప్రాజెక్టు వ్యవహారం ఆలస్యం జరగకుండా నడిపించాలి.

ఈ విచారణ సంఘ నివేదిక నిర్ణయాలు మద్రాసు ప్రభుత్వమువారి వాదనలతో ఏకీభవించుచున్నవి.

ఈ నిర్ణయం వచ్చిన తర్వాతనే పబ్లిక్ వర్క్సు ఇరిగేషను మంత్రి గౌ॥ భక్తవత్సలంగారు, ఉభయగోదావరుల శాసన సభ్యులతో రామపాదసాగర నిర్మాణ ప్రదేశమును తనిఖీచేసిన సంగతి పాఠకులకు విదితమే.

ఢిల్లీలో ఆశాభావం

రాజ్యాంగపరిషత్తు సలహా దారునితో లీగ్ అధ్యక్షుని చర్చలు

లీగ్ కేంద్రప్రభుత్వంలో చేరే సూచన

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: జిన్నా-నెహ్రూ సమావేశం జరుగుతుందని ఇక్కడి రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు. లార్డువేవెల్‌తోనూ, సర్ బి. ఎన్. రావుగారితోను సంప్రతింపుల అనంతరం లీగ్ అధ్యక్షుడి వైఖరి ఏవిధంగా వున్నదీ తెలియడంలేదు. మొత్తంమీద ఢిల్లీలో ప్రస్తుత సంభాషణలపై ఆశాభావమే ద్యోతకమవుతున్నది. ముస్లింలీగువైఖరి త్వరలోనే మారిపోగలదని ఇక్కడికొంతమంది అభిప్రాయపడుతున్నారు. ముస్లిం లీగ్ కేంద్రప్రభుత్వంలో చేరినప్పటికీ అందులో ఆశ్చర్యపడవలసిన దేమీ వుండదని వీరి ఉద్దేశం. కేంద్రప్రభుత్వంతో పాటు రాజ్యాంగ పరిషత్తులోకూడా ముస్లింలీగు సభ్యులు చేరతారనే వీరినమ్మకం. ఈ వారాంతానికి పరిస్థితి స్పష్టపడగలదు.

దేశంలో రక్తపాతం సంభవించడం తన కేమాత్రం ఇష్టంలేదని జిన్నా ఇటీవల చెప్పివున్నాడు. ఒకవైపు పాకిస్థాన్ సాధన తన లక్ష్యమని చెబుతూ యూనియన్ ప్రభుత్వప్రగతి పాదనకు ఇష్టపడ్డాడు. ముస్లింలీగు మిత్రము, హిందూ ముస్లిం సామరస్యవాదులు జిన్నాను కలుసుకొని భారతదేశ చరిత్రలో ఇది చాలా కిష్టసమయమని, ఇప్పట్టున హిందూ-ముస్లిం సామరస్య పరిష్కారానికి ఎంతైనా ప్రాధాన్యం వున్నదనీ వాదించారు. జిన్నాసావధానంగా పరిస్థితిని పరిశీలించుకున్నాడు.

ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమాన్ని మెరుపుయుద్ధం ధోరణిలో జరిపితేనేగాని, ఫలితం వుండదని కొంతమంది ముస్లిముల వాదన. దీర్ఘకాలం జరిపినట్లయితే ముస్లిం

2 వ పేజీ చూడుడు

ఆరోగ్యశాఖ మంత్రుల సభ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: రాష్ట్రీయ ఆరోగ్యశాఖా మంత్రుల సభ అక్టోబరు 10, 11, 12 తేదీలలో ఇండియాప్రభుత్వ ఆరోగ్య శాఖా మంత్రి సర్ షాఫత్ అహమ్మద్ ఖాను అధ్యక్షతనను, న్యూఢిల్లీలో జరుగును. హెల్తు సర్వే అండ్ డెవలప్‌మెంటు కమిటీ సలహాలను సభవారు విచారించెదరని తెలియుచున్నది. అ. ప్రె.

మాట్లాడటమైనా మానివేయాలి, ఉద్యోగంనుంచైనా విరమించాలి; వాలెస్‌కు ట్రూమన్ హెచ్చరిక

వాషింగ్టన్, సెప్టెంబర్ 18: అమెరికా విదేశాంగవిధానం విషయమై మాటలాడడం మానివేయాలి, లేదా మంత్రివర్గంనుంచి తప్పుకోవాలి అని అమెరికాప్రభుత్వ వాణిజ్యశాఖ కార్యదర్శి వాలెస్‌కు అధ్యక్షుడు ట్రూమన్ ఆఖరి హెచ్చరిక చేసినట్లు ఉన్నత అధికారవర్గాల ద్వారా తెలియవచ్చిందని స్థానికప్రముఖ రాజకీయవ్యాఖ్యాత ఒకడు వెల్లడించాడు.

అధ్యక్షుడు ట్రూమన్ ఈరోజు రాత్రి 8.30 కు వైట్‌హౌసులో వాలెస్‌ను స్వయంగా కలుసుకొని మాట్లాడబోతున్నాడు. బహుశా వీరిద్దరిసమావేశంతో వాలెస్ ఉపన్యాసంతో రేగిన గాలిదుమారం అణిగిపోవచ్చు ననుకుంటున్నారు.

హెన్రీ వాలెస్ వ్రతం

వాషింగ్టన్, సెప్టెంబరు 19: గతరాత్రి వైట్‌హౌసుకు వెళ్లి ప్రెసిడెంట్ ట్రూమన్‌తో తాను రెండున్నరగంటలసేపు సంభాషించానని, తన రాజీనామాప్రస్తావ రాలేదని అమెరికా వాణిజ్యశాఖామంత్రి హెన్రీ వాలెస్ ప్రకటిస్తున్నాడు.

పారిస్ శాంతిసమావేశం పూర్తిఅయే వరకూ తా నేవిధమైన ప్రకటనలనుగాని, ఉపన్యాసాలనుగాని చేయబోవడం లేదని కూడా హెన్రీ వాలెస్ తెలుపుకున్నాడు.

గంటల పంచాంగం

వ్యయ నం॥ భాద్రపద బ॥ దశమి 1946 నం॥ సెప్టెం 20 శుక్రవారము

బ॥ దశమి రా 7-29 పున సా 6-31 వర్జ్యం ఉ 7-2 ల 8-34 కు.

బ॥ ఏకాదశి సెప్టెం 21 శనివారం

బ॥ ఏకాదశి సా 5-58 పుష్య సా 5-38.

ఆంధ్రపత్రిక

వ్యయ నం॥ భాద్రపద బ॥ దశమి

శుక్రవారము

సంగ్రామసన్నాహాలు

యుద్ధము ముగింపు దశకు వస్తూ ఉండిన రోజులలోనే అగ్ర రాజ్యత్రయముమధ్య అభిప్రాయ భేదములు పొడచూపినవి. యుద్ధం పూర్తిఅయి శాంతిస్థాపనా ప్రయత్నములు ప్రారంభము కాగానే ఈ విభేదములు విస్పష్టముగ వెల్లడి అయినవి. ఫ్రాన్సు బ్రిటనులు ఒక సంఘముగ ఏర్పడవలెనని కొందరు, ఆంగ్లభాషను మాట్లాడు దేశములన్నియు చేరి ఒకసంఘముగ ఏర్పడవలెనని మరి కొందరు సూచించుచూ వచ్చిరి. అట్టి సంఘములు ఖచ్చితముగ ఏర్పడక పోయినప్పటికిని, ఆయా దేశములు ఆచరణలో మాత్రము అదేవిధముగ వ్యవహరించుచున్నవి. 1945 లో జరిగిన పాట్స్‌డామ్ సమావేశమునకు పూర్వమే ప్రపంచ అగ్రరాజ్యములు రెండు కక్షులుగ ఏర్పడినవి. అగ్రరాజ్యములలో సందేహములు ప్రబలినవి. అట్టి సందేహముల నివృత్తికే అగ్రనాయకత్రయము గత వేసవిలో సమావేశమైరి. అందువలన సందేహములు తొలగి సంబంధములు సన్నిహితము లైనవని చెప్పుటకు మాత్రము వీలులేదు. క్రమముగ వృద్ధి చెందుచు వచ్చినవి. మేమాసములో జరిగిన విదేశాంగమంత్రుల సమావేశానంతరము అమెరికా, రష్యా ప్రతినిధులు గావించిన ప్రకటనల వల్ల ఉభయరాజ్యములు ఒకదానికొకటి దూరమై పోయినట్లు స్పష్టమైనది.

యుద్ధమును గెలుచుటకు మిత్రరాజ్యములన్నియు ఒకే విధానమును అనుసరించినవి. ఒక దేశపు విధానమునకు ప్రతికూలముగ నుండగల విధానమును మరొక దేశము అనుసరింప లేకపోయినది. నాటి అవసరములే అందుకు కారణము. మిత్రరాజ్యములన్నియు ఐక్య, ఏకవిధానమును అనుసరించినవి గనుకనే యుద్ధమును గెలువ కలిగినవి. అట్టి విధానమును యుద్ధానంతరము అనుసరింప లేకపోయినవి గనుకనే శాంతిని సాధింపలేకున్నవి.

ఆశయము ఒకటి కానపుడు, అపేక్షలు భిన్నమైనపుడు విధానము ఒకటి కాజాలదు. అమెరికా, బ్రిటను, ఫ్రాన్సులకు అప్పు అడిగినదె తడవుగ ఇచ్చుటయు, రష్యా ఎన్నిపర్యాయములు కోరినన్నూ ఆ దేశమునకు మాత్రము అప్పు పెట్ట కుండుటలోనే ఈ విషయము స్పష్టమగుచున్నది. అమెరికా వాణిజ్య శాఖా కార్యదర్శి హెన్రీవాలెస్ అధ్యక్షుడు ట్రూమన్‌కు వ్రాసిన లేఖలో ఈ విషయము విశదీకరించెను. ఏక ప్రపంచమును ఏర్పరచవలెనన్న అమెరికా-రష్యాలు కలసి మెలసి మెలగుట నేర్చుకొనవలెనని కూడ వాలెస్ హెచ్చరించెను. ఆ ప్రకారము అమెరికా వైదేశిక విధానమును మార్చుకలెనని కూడ ఆయన కోరెను. వాలెస్ ఈ లేఖను జులై 23 వ తేదిన వ్రాసియుండెను. అప్పటికి రెండు మాసములకు పూర్వమె సోవియట్ విదేశాంగ మంత్రి మాలటాఫ్ "ఆంగ్లో-అమెరికను వర్గము" శాంతిస్థాపనకుగాక, రష్యాపై దండయాత్రకు సన్నాహములు చేయుచుండెనని విమర్శించిరి. మాలటాఫ్ విమర్శ సహేతుకమేనని వాలెస్ ప్రకటించెను.

అమెరికాగాని, బ్రిటన్‌గాని, సోవియట్ సందేహములకు, భయానికి ఆధారములు లేవని చెప్పలేకున్నది. ఏనుక అమెరికా ప్రభుత్వ సహాయ కార్యదర్శిగ ఉన్న సమ్నర్ వెల్స్ గత మే 26 వ తేదీన తెలిపినట్లు "సామ్రాజ్య రాజ్యములు గత 12 మాసములుగ అనుసరించుచున్న విధానములు వీరి ఆశయముల, సంకల్పముల శంకించుటకు రష్యాకు ఆధారములనమకూర్చినవి." బ్రిటన్‌లోనూ, అమెరికాలోనూ కూడా కొందరు సోవియట్ ప్రతికూల ప్రచారమునేగాక, తృతీయ సంగ్రామము మనివార్యమని కూడ ప్రచారము చేయుచుండిరి. ఇటీవల దూరప్రాచ్య ప్రాంతముల సంచారము చేసిన అమెరికా ప్రజాప్రతినిధి సభ సైనిక వ్యవహారముల ఉపసంఘసభ్యులు, ఆప్రాంతమున రష్యా సమర సన్నాహముల విస్తారముగ చేయుచున్నదని తెలిపిరి. అట్టి సన్నాహముల నెదుర్కొనుటకు అమెరికా ఆ ప్రాంతమున సైనికబలమును వృద్ధిచేయవలసియుండెనని కూడ పేరు హెచ్చరించిరి. అమెరికాలో సోవియట్ వ్యతిరేక ప్రచారమును, రష్యాలో అమెరికా వ్యతిరేక ప్రచారమును విస్తారముగ పరివర్తముగ సాగుచున్నది. గత శుక్రవారము వాలెస్ ప్రసంగము, అనంతర వివాదమువలన అమెరికా-రష్యా సంబంధములు మరింత క్లిష్టము కాగలవు. వాలెస్ ప్రసంగమువలన చెలరేగిన 'తుపాను'ను గమనించిన, అమెరికను ఉన్నతాధికారులు రష్యా వ్యతిరేకవైఖరి గలఘాతుకని స్పష్టమగుచున్నది. నవంబరులో ఎన్నికలు జరుగనున్నవి. ట్రూమన్ తిరిగి అధ్యక్ష స్థానమునకు పోటీ చేయ దలచెను. ఈ స్థితిలో ట్రూమను వాలెస్ ప్రసంగము విషయమున తన యభిప్రాయమును విస్పష్టము చేయలేకుండెను.

బ్రిటిషు కార్మికపక్షము గత సంవత్సరము ఎన్నికల ప్రచారములో తాము రష్యాతో కన్సర్వేటివ్‌లకంటె మెరుగుగ వ్యవహారములు జరుపగల మని ప్రకటించుకొనిరి. కాని బ్రిటనులో కార్మిక ప్రభుత్వ మేర్పడినను బ్రిటను-రష్యా సంబంధములలో ఎట్టిమార్పు వచ్చియుండలేదు.

ప్రపంచ రాజ్యములు రెండు వర్గములుగ ఏర్పడిపోయినవి. ఇక ఉభయవర్గములకు సంపూర్ణ అనివార్యము. రష్యా భౌగోళికముగ చాల ముఖ్యమైన స్థానమును ఆక్రమించియున్నది. రష్యాను ఎవరు పాలింతురో వారు సమస్త ప్రపంచమును పాలింపగలరని సైనిక నిపుణుల యభిప్రాయము. హిట్లర్ కూడ అదే ఉద్దేశములో రష్యాపై దండెత్తెను. కనుకనే బ్రిటను, అమెరికాలు రష్యాను వేరుచేసి వేయవలెనని ప్రయత్నించుచున్నారు. రానున్న తృతీయసంగ్రామమున ఆసియాదేశములు ప్రముఖ పాత్రను వహింపగలవు. పండిట్ నెహ్రూ ఏర్పాటు చేయుచున్న అఖిల ఆసియామహాసభ అత్యంత ప్రధానమైనది. ఆసియాదేశములపై ఉభయవర్గములకును అపేక్షలున్నవి. కాని ఆసియాదేశములు మాత్రము పాశ్చాత్యరాజ్యముల హస్తగతము కారాదు. ద్వితీయ సంగ్రామ ఫలితముగ సంప్రాప్తమగుచున్న స్వాతంత్ర్యమును పదిలపరచుకొనుటకు అన్నిరాజ్యములును ఒకే విధమగు వైదేశిక విధానమును అనుసరింప వలెను. అఖిల ఆసియా మహాసభ ఇందు కుపయోగపడగలదని ఆశిస్తున్నాము.

బ్రిటిష్ హైకమిషనర్

(1-వ పేజీ తరువాయి)

కాలంలో ఈ హైకమిషనర్ బ్రిటిష్ప్రభుత్వం తరఫున ప్రాతినిధ్యం వహిస్తాడు. బ్రిటన్ భారతదేశాల ఆర్థిక వ్యవహారాలను ఇతడు ముఖ్యంగా చూస్తుంటాడు.

కొందరి ప్రయాణం

భారతదేశంలో బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్‌గా జి. బి. సైమన్ పనిచేస్తాడనే అధికారప్రకటన ఆగస్టు 26 వ తేదీన వెలువడింది. ఢిల్లీలో హైకమిషనర్ కార్యాలయమేర్పాట్లను పూర్తి చేయడానికి సైమన్ భారతదేశానికి ప్రయాణమవుతున్నాడనికూడా ఆప్రకటనే తెలియజేసింది. సెప్టెంబరు 10 వ తేదీనే కొంతమంది భారతదేశానికి ప్రయాణమైనట్లు ఈ రాత్రి అధికారప్రకటన తెలుపుకున్నది.

జి. బి. సైమన్ వయస్సు 44 సంవత్సరాలు. ఇండియా కార్యాలయంలో 20 సంవత్సరాలపాటు పనిచేసినవాడు.

భారతదేశంలో జరగబోతున్న రాజ్యాంగ మార్పులదృష్ట్యా, హైకమిషనర్ నియామకం అత్యంత ప్రధానమైనదని లండన్ లోని విషయజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.

బ్రిటిష్ హైకమిషనర్‌ను నియమించాలని కాబట్టి, భారతదేశానికి బ్రిటిష్‌వారు అధినివేశప్రతిపత్తిని మాత్రమే ఇవ్వబోతున్నారని ఊహించడానికి వీల్లేదట. భారత రాజకీయసమస్యా పరిష్కారవిషయంలో బ్రిటిష్ప్రభుత్వం తలపెట్టిన విధానం ఏవిధంగానూ మారలేదు. భారతదేశ రాజకీయభవిష్యత్తును నిర్ణయించుకోవలసిన వారు భారతీయులే. అధినివేశప్రతిపత్తికి భారతదేశం ఇష్టపడేట్లయితే, బ్రిటిష్‌వారు పంతానికిపోరు.

ఈ కొత్త హైకమిషనర్ బ్రిటిష్‌విదేశాఖలో బాగా ఆరితేరినవాడు. భారతదేశం స్వాతంత్ర్యాన్ని స్థాపించుకొన్న తర్వాత, ఆతరుణం వచ్చినప్పుడు హైకమిషనర్ కార్యాలయమే భారతదేశంలో బ్రిటిష్‌రాయబార కార్యాలయంగా మారుతుంది. ఇప్పుడు ఈవిధంగా హైకమిషనర్‌ను నియమించడం కేవలం తాత్కాలికమైన ఏర్పాటు.

భారతదేశంతో వాణిజ్య, వ్యాపార సంబంధాలను పెంపొంద జేసుకోవాలని బ్రిటను అత్యుత్సాహ పడుతున్నది. కాబట్టి, అందుకు అనుకూలంగా ఇప్పుడు హైకమిషనర్‌ను నియమించినందుకు బ్రిటిష్‌వారు హర్షిస్తున్నారు.

హైకమిషనర్ బాధ్యతలను నిర్వహించినప్పటికి, భారత రాజకీయ సమస్యాపరిష్కారం విషయంలో కూడా పెథిక్ లారెన్స్ పెథిక్ లారెన్స్ సహాయపడుతుంటాడని కొందరు అభిప్రాయపడుతున్నారు.

బ్రిటిష్ హైకమిషనర్ నియామకంవల్ల ఇండియా కార్యాలయ హోదాలో ఏ విధమైన మార్పురాదని విషయజ్ఞులు అంటున్నారు. ఇండియా కార్యదర్శిగా పని చేసున్న లార్డు పెథిక్ లారెన్స్ హోదాకు ఎట్టిభంగమూ రాదట. ఇండియా కార్యాలయం బ్రిటిష్ హైకమిషనర్‌తో అత్యంత సన్నిహితంగా పనిచేస్తుంటుంది.

వజీర్‌స్థాన్

(1 పేజీ తరువాయి)

కాదు. పాలీఖేలు తెగకు చెందవలసిన వంతుకంటె ఎక్కువవంతును వారు కోరుచున్నారని మహమూదులు ఆక్షేపించి అభ్యంతరపరచిరి. మహమూదులకున్నూ పాలీఖేలు తెగకున్నూ యీవిషయములో పెద్ద తగాదా ఏర్పడింది. ఈ తగాదాను పరిష్కరించుటకై దక్షిణ వజీరుస్థానులోని బ్రిటిషు పొలిటికలు ఏజంటు యీ పాలీఖేలు నాయకులను రజ్మాకువద్ద సమావేశము కావలెనని కోరెను.

జూను 19 తేదిని పాలీఖేలు తెగవారు జాండోలా-రజ్మాకు రస్తాయిదగ్గర ఒక గ్రామంలో సమావేశమైనారు. బ్రిటిషు పొలిటికలు ఏజంటు సమావేశపరచదలచిన సభకుహాజరుకావడమునకూర్చి ఆలోచించారు. కాని, యీ పాలీఖేలు తెగలో చేరిన టువంటి బ్రోమీఖేలు అనే అంతర్జాతీయుడు బుగిలిన పాలీఖేలు తెగవారికి తెలియకుండా ఒక నిర్ణయము చేశారు. బ్రిటిషు ప్రభుత్వమువారి కాలూకు ఒక అధికారిని ఛాటుమాటుగా పాంచి పట్టుకొని తీసికొని పోయినట్లయితే, తమ కష్ట నిష్ఠురము లన్నియు బ్రిటిషు అధికారులకు బాగా బోధపడగలవని తీర్మానించారు. జూను 21 తేదీని అశిస్టెంటు గారి జను ఇంజనీరు (పటాలపు ఇంజనీరు) రజ్మాకునంచి జాండోలాకు ప్రయాణమై పోవలసి యుండెను. కనుక ఆనాడు సదరు ఇంజనీరును పట్టుకొని బంధితునిగా తీసికొని పోదలంచిరి. కాని ఆనాడు వజీరుస్థానులోని బ్రిటిషు పొలిటికలు ఏజంటు గారే ఆ రస్తామీదుగా మోటారు లారీలో ప్రయాణము చేయుచుండిరి. ఆయన మోటారు పైభాగాన బ్రోమీఖేలు, తెగవారు చాలామంది, తుపాకులను విశేషంగా కాల్చి చుట్టుముట్టిరి. పొలిటికలు ఏజంటు పింటనున్న పరివారములో ముగ్గురికి గాయములయ్యెను. లారిని బాటీ చేసిరి. పొలిటికల్ ఏజంటును మేజరు డొనాల్డును, పొలిటికలు ఏజంటు కాలూకు సర్జనరు డా॥ వజీరు అహమ్మదును, పొలిటికలు ఏజంటు కాలూకు పైపిస్టు అన అబ్దుల్ అజీజును బ్రోమీఖేలు తెగవారు పట్టుకొని రస్తాకు 7 మైళ్ల దూరములోనున్న తమ గ్రామములకు తీసికొని పోయిరి.

ఈ సంగతి వెంటనే కాలూకులోనున్న వజీరుస్థాన్ ప్రెసిడెంటుకు తెలిసి పాలీఖేలు తెగనాయకుణ్ణి బ్రోమీఖేలు తెగవారి వద్దకుపంపెను. బందీలుగ తీసికొని పోబడిన వారిని తిరిగి విడుదలచేయవలసినదిగా కబురుపంపెను. మహమూదుల నాయకుల సమావేశము రాజ్మాకులో జరుగనున్నయు, నాయకులందరు రావలెననియు ప్రకటించెను. జూను 24 తేదీని మహమూదుజాతి నాయకుల సమావేశం జరిగెను. బ్రిటిషు గవర్నమెంటువారికి మహమూదు జాతివారికి ఏర్పడియున్న ఒడంబడిక ప్రకారముగా యీ దుర్వార్త కార్యమునకు మహమూదు జాతివారందరును జవాబుదారులుగా బ్రిటిషువారిచే పరిగణింపబడగలరు. గనుక మేజరు డొనాల్డువారిని ఆయనతో బాటు పట్టుకోబడిన మిగిలిన యిద్దరిని వేవరకుగా వెంటనే విడుదలచేయవలెనని మహమూదుజాతి సమావేశంలో (జిర్గాలో) తీర్మానింపబడెను. ఇటువంటి దుష్కార్యము మహమూదు జాతికంతకును అప్రతిష్ఠను కల్పించునని సభలో (జిర్గాలో) తీర్మానింపబడెను.

వారిని విడుదలచేయుటకై బ్రోమీఖేలు తెగనాయకులతో మాట్లాడు నిమిత్తమై మహమూదుల జిర్గావారు కొందరు ప్రతినిధులను పంపిరి.

కాని బ్రోమీఖేలు తెగవారు తమకు రూ 60 వేలు యిస్తే బంధితులను విడుదల చేస్తామన్నారు. వారిని బంధించినందుకై తమరిని దండించకూడదన్నారు. దండించుట జరుగక పోతే అభయహస్త మివ్వవలెనన్నారు. అభయహస్తము ప్రకారముగా సెరవేర్చబడునంటుకు హామీ ఉండవలెనన్నారు. సదరు హామీనిమిత్తమై తమవద్ద 50 తుపాకులను దాఖలుచేయవలెనన్నారు లేదా రూ 50 వేలు కొక్కటము యివ్వవలెనన్నారు. కాని, వజీరుస్థాన్ ప్రెసిడెంటు యీ షరతులు కంగీకరించలేదు. కాని మహమూదుజాతి నాయకులు వారు కోరిన రూ 60 వేలున్నూ రూ 50 వేలున్నూ అనగా వెరశి రూ 1 లక్ష 10 వేలు కొక్కటము తమంతట తామే వసూలుపరచి పాలీఖేలు నాయకుల చేతికిచ్చిరి. అయితే యీ మొత్తమును బ్రోమీఖేలు తెగవారికి యివ్వకూడదనియు, అలా యిచ్చినట్లయితే ఆ మొత్తమునకు పాలీఖేలు తెగవారే బాధ్యులగుదురనియు యీ మొత్తమును క్రమశః తిరిగి యిచ్చివేయవలసి యుండునని యు పాలీఖేలు తెగవారికి మహమూదు నాయకులు హుంకరించి తెలియజెప్పి రూ 1 లక్ష 10 వేల మొత్తమును యిచ్చిరి.

కాని, యీ మొత్తము బ్రోమీఖేలు తెగవారికి యివ్వబడెను. కొంత రాయబారం జరిగినప్పిమ్మట మేజరు డొనాల్డు గారును ఆయన అనుచరు లిద్దరును విడుదలచేయబడి జూలై 2 తేదీని వారు రజ్మాకునకు తీసికొని రాబడిరి.

ఈ సరము జరిగినందుకు పాలీఖేలు తెగవారు జవాబు చెప్పవలసి యున్నారు. సరం చేసినది బ్రోమీఖేలు తెగవారే కాని, యీ సరం జరిగిన ప్రాంతమంతయును పాలీఖేలు తెగవారి అధికారానికి లోబడి నదై యున్నది. కనుక, యీ వ్యవహారాన్నిగూర్చి ఆలోచించుటకు పాలీఖేలు తెగ నాయకులందరును రాజ్మాకు లో సమావేశము కావలెనని బ్రిటిషువారిప్రెసిడెంటు ఆహ్వానించెను. ఈ సమావేశమునకు వారు హాజరుకానందున చాలా పర్యాయములు తిరిగితిరిగి వాయిదాలు వేయవలసినది. పాలీఖేలు తెగవారు సమావేశమై యీ అపరాధమునకు తగిన సమాధానమును చెప్పకానని యెడల, మహమూదు తెగవారందరూ ఇందుకు జవాబుదారులు కావలసి వచ్చును.

ఆ విధంగా యీ అపరాధ బాధ్యత మహమూదు తెగవారందరికీ బాధించవలెనని ఉద్దేశంతోనే పాలీఖేలు తెగవారు సమావేశానికి రాకుండా తప్పించుకొనుచున్నారు. కాని మహమూదు తెగ నాయకులు బ్రిటిషు రెసిడెంటుకు స్పష్టంగా ముందుగానే తమ అభిప్రాయం తెలియజేశారు. బ్రోమీఖేలు తెగవారి మీద బ్రిటిషు అధికార్లు వెంటనే తగిన ప్రతీకార చర్యలు చెపడితేనే మహమూదు జాతివారందరిలోను పెద్ద తగాదాలు సంభవించ గలవని తెలియజేశారు. తమకు కూడా దండన ప్రాప్తించవచ్చునని మహమూదు నాయకులు భయపడిరి.

అందుమీదట అచటి పొలిటికల్ ఏజంటు పాలీఖేలు తెగవారికి ఒక తాఖీదును జారీ చేయవలసినదిగా గవర్నరు జనరలును కోరెను. ఒక నిర్ణీత గడువులో పాలీఖేలు తెగవారు తమకు విధింపబడు మరతులను సెరవేర్చని యెడల, వారు నివసించే ప్రాంతాలు విమానదాడులకు గురిచేయబడునని సదరు తాఖీదు ద్వారా పాలీఖేలు తెగవారికి తెలియజేయగోరెను. సదరు తాఖీదులో యీ క్రింది మరతులు విధింపబడెను.

(1) రూ 1 లక్ష 10 వేల రొక్కం తిరిగి వాపసు చేయవలెను. ఈ మొత్తము మహమూదుజాతి వారందరిపద్దమండి కాబట్టవలసినదే అయినప్పటికీ, యీ అపరాధమునకు దండన పాలీఖేలువారే అనుభవించవలెననియు, అందులో ముఖ్యంగా బ్రోమీఖేలు తెగవారు అనుభవించవలెనని మహమూదు నాయకులు తెలియజేశారు. ఈ దుర్వార్తను వారు సహింపక గర్జించియున్నారు. కనుక మహమూదుజాతి వారందరి పద్దనుండి యీ మొత్తము రాబట్టుకొనబడదు.

(2) మోటారులారీని లూటీ చేసినందుకున్నూ కొందరిని గాయపరచినందుకున్నూ రూ 20 వేలు నష్టపరిహారంగా చెల్లింపవలెను.

4. ఈ మరతులకు చెల్లించుటకు గ్యారంటీగా పాలీఖేలు తెగలోనివారిని 20 మందిని జామీనుగా బ్రిటిషువారి అధీనంలో ఉంచవలెను.

ఈ మరతులు జూలై 26 తేదీని పాలీఖేలు తెగవారికి వెల్లడిచేయబడెను. ఈ మరతులుగల తాఖీదుకాగితాలు కరపత్రాలుగా పాలీఖేలు తెగవారికి అందజేయబడెను. జూలై 30 తేదీ నాటికి మరతులను సెరవేర్చనియెడల శిక్షింపబడుదురని తెలియజేయబడెను. జారీ గ్రామములలో యీ కరపత్రాలు తిరిగి జూలై 30 తేదీని విమానాలమీదనుండి క్రిందకు వేయబడెను; ప్రజలకుకూడా పంచిపెట్టబడెను మరునాడు వారాగ్రామాలను వారు ఖాళీ చేసి వెడలి పోవలెననియు, తమ పశువులతో సహా వెడలిపోవలెననియు, ప్రమాద పరిస్థితి తొలగిపోయిన దని తిరిగి ప్రకటించే వరకు వారి గ్రామాలకు వారు రాకూడదనియు తెలియజేయబడెను.

ఆగస్టు 10 తేదీని ఆ గ్రామాలమీద విమానదాడులు జరుపబడెను. బ్రోమీఖేలు తెగజారు నివసించే గ్రామాలమీదనే ముఖ్యంగా యీ విమానదాడులు జరుపబడెను. ఆగస్టు మాసమంతయును యీ విమానదాడులు జరుగుచునేయుండెను. బ్రోమీఖేలు తెగవారిలో ఆరు ముఠాలవారు నివసించే ప్రాంతాలకు చాలా తీవ్రనష్టం కలిగెను. 5 గురు మరణించి ఒకరు గాయపడెను.

ఈ విమానదాడులు జరుగుచుండినకాలమందు పాలీఖేలు తెగలోని మిగిలినవారందరునుమహమూదులలోని మిగిలిన శాఖల వారున్నూ దానితో సంబంధం లేకుండా తొలగియుండిరి. బ్రోమీఖేలువారికి ఏ విధమైన సహాయమును వారు చేయలేదు.

సెప్టెంబరు మాసారంభంలో మహమూదు జాతినాయకులందరును సమావేశమై బ్రిటిషు ప్రెసిడెంటును కలిసికొని మట్లాడిరి. పాలీఖేలు తెగవారు రూ 1, లక్ష 10 వేలు వాపసుచేయుటకు ఒప్పుకొన్నారు. తాఖీదులో చెప్పబడిన మిగిలిన మరతులనుకూడా చెల్లించుటకు అంగీకరించిరి. బ్రిటిషు పొలిటికలు ఏజంటు పాలీఖేలు తెగవారి ఒప్పందములను స్వీకరించి అంగీకరించెను. వెంటనే విమానదాడులను ఆపివేయవలెనని ఉత్తరువుచేసెను. తదాదిగా పాలీఖేలు తెగవారు రాజ్మాకునకు వచ్చి తమ ఒప్పందముప్రకారము బ్రిటిష్ పొలిటికలు ఏజంటుకు తృప్తికరముగా మరతులను సెరవేర్చుచున్నారు.

సంస్థాన ప్రజామండలి తీర్మానాలు

(1 పేజీ తరువాయి)

అదీకాక, రాజ్యాంగ పథకమును వివరిస్తూ స్టేటు కార్యదర్శి, మే 17 న కావించిన ప్రకటనలో ఇలా ఉన్నది:" ప్రమేయమున్న అన్నిపార్టీలతోనూ సమాలోచనలు జరిపి ఈ సంప్రతింపుల సంఘాన్ని ఏర్పరచడమౌతుంది." కాబట్టి, సంఘములో సంస్థాన ప్రజాప్రతినిధులను చేర్చుకొనంతవరకూ, దీనిని స్వయముగా నిర్మాణపరిచి పూర్ణముగా పరిగణించుటకు వీలు లేదని మా అభిప్రాయము.

సంస్థానాలలో బాధ్యతాయుత ప్రభుత్వములు ఏర్పడవలెనని కోరుతూ స్థాయి సంఘమువారు ఈ తీర్మానం కావించారు.

అ. భా. సంస్థాన ప్రజా మండలి సంస్థానాలలో బాధ్యతాయుత ప్రభుత్వ మేర్పడవలెనని శీఘ్రకాలం నుంచీ కోరుతూవచ్చింది. ఈ కోరిక ఎప్పుడో నెరవేరవలసింది. దేశంలో నేర్పడిన కొత్త సంగతి సందర్భాలను బట్టి ఈ విషయమును పునర్విచారణ చేయవలసిఉన్నది. దేశములో తాత్కాలిక ప్రభుత్వము స్థాపించబడినది; అనతికాలంలో రాజ్యాంగ పరిషత్తు సమావేశము కానున్నది. ఈ రెండు సందర్భాలను బట్టి సంస్థానాలలోకూడా అనేక కొత్త పరిస్థితులు పుష్టిఅయినవి. ఇందువల్ల, సంస్థానాల రాజ్యాంగములను సంస్కరించడానికి జాప్యం చేయకూడదు. ఇది జరూరుగా పరిష్కరించవలసిన సమస్య. సంస్థానాలు ఇకముందుకూడా వెనకటిలాగానే ఉన్నట్లయితే, సంస్థానాలకూ తాత్కాలిక ప్రభుత్వానికీ ఉన్న సంబంధబాంధవ్యాలు సళ్ళతచెడి క్రమేణ భగ్నమైపోగలవు. సంస్థానప్రజలు బ్రిటిష్ ఇండియా ప్రజలతో సమానధాయాలో ఉండాలని కోరుతున్నారు, ఈ పూర్వకోసం ప్రజలు ఆతురతో అర్రులు చూస్తున్నారు.

సంస్థానాలలో బాధ్యతాయుత ప్రభుత్వము స్థాపించి, పూర్వపద్ధతిని తక్షణమే మార్చుచేయకపోయినట్లయితే, ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి చెలరేగి అవాంఛనీయమైన పర్యవసానములకూ, సంఘర్షణలకూ దారితీయగలదు.

కాబట్టి, సంస్థానములలో బాధ్యతాయుత ప్రభుత్వము స్థాపించగలందులకై తక్షణమే తగిన చర్యలు ఉపక్రమించవలసి ఉంటుందని స్థాయిసంఘమువారు అభిప్రాయపడుతున్నారు.

ఈ విషయంలో సంస్థానాలుకూడా మిగతా దేశం అంతా అనుసరించిన పద్ధతే అనుసరించవలయును. మొట్టమొదట సంస్థానములందు ఆయా ప్రజలకు విశ్వాసపాత్రమైనటువంటి ప్రజాప్రతినిధులతో కూడుకున్న తాత్కాలిక ప్రభుత్వములు ఏర్పడవలయును. ఈ తాత్కాలిక ప్రభుత్వము ఆయాసంస్థాన ప్రజలు రాజ్యాంగ పరిషత్తులను ఎన్నుకొనగలందులకై తగిన ఎర్పాట్లుచేయవలయును.

ఆయా సంస్థానాల రాజ్యాంగపరిషత్తులు క్రిందచెప్పిన ఈ రెండు కార్యములను నిర్వహించవలసిఉంటుంది:

సంపూర్ణముగా బాధ్యతాయుతమయిన ప్రభుత్వములు స్థాపించడము; ఇరుగుపొరుగునఉన్న సంస్థానాలతోగాని, రాష్ట్రాలతోగాని రాయబారాలు జరిపి దేనిలోనైనా పూర్తిగా లీనమైపోవడమా లేక కొన్నిటితో కలిసి ఒక కూటంగా ఏర్పడడమా అన్నవిషయమును నిర్ణయించడమున్నూ సంస్థాన వ్యవహారములను ఈపద్ధతి ప్రకారమే నడపడం మంచిది. అ. భా. రాజ్యాంగపరిషత్తు పథకానికి ఈ పద్ధతి కాదు; అదీకాకుండా దీనివల్ల ఆయా సంస్థానాలకు తగినంత ప్రాతినిధ్యంకూడా లభిస్తుంది."

భారతసమితిలో పాల్గొనే వివిధవ్యక్తుల లోనూ పరిపాలన ఆధునిక పద్ధతులలో అభ్యుదయకరంగా కొనసాగవలెనంటే, కనీసం 50 లక్షల జనాభా గలిగినటువంటివన్నీ 8 కోట్ల రూపాయల ఆదాయం ఉన్నటువంటివన్నీ సంస్థానాలను మాత్రమే ప్రత్యేక వ్యక్తిహోదాకు అర్హమైనవిగా పరిగణించవలెనని స్థాయి సంఘమువారు మరో తీర్మానం కావించారు.

అయితే తగిన హేతువులుండి అవసరమునితోస్తే, కొన్ని కొన్ని సందర్భాలలో ఈ నిబంధనను సడలించవచ్చును. కాని ఆధునిక పద్ధతులలో అభ్యుదయకరంగా పరిపాలన కొనసాగించలేని ఏ సంస్థానాన్నీ ఏ పరిస్థితిలోనైనప్పటికీ సమితిలో ప్రత్యేక వ్యక్తిగా పాల్గొన నివ్వకూడదు."

అ. భా. సంస్థాన ప్రజామండలి అధ్యక్షతన సురించి కమిటీవారు ఇలా తీర్మానించారు:—

తాత్కాలికప్రభుత్వములో చేరినందున, తానిక అ. భా. సంస్థాన ప్రజామండలి అధ్యక్షుడుగా వ్యవహరించాలనని పండిట్ జవహర్లాల్ నెహ్రూ వెల్లడించాడు. కాబట్టి, ఉపాధ్యక్షుడైన షేక్ మహమ్మద్ అబ్దుల్లా అధ్యక్షుడు కావలసియున్నది. కాని షేక్ మహమ్మద్ అబ్దుల్లా ఖైదీగా ఉన్నందువల్ల అతడు విడుదల అయి అధ్యక్షుపదవి స్వీకరించేవరకుఅతని తరఫున ఒక తాత్కాలిక అధ్యక్షుణ్ణి నియమించవలసివచ్చింది. తాను అధ్యక్షుడుగా వ్యవహరించలేకపోయినప్పటికీ స్థాయిసంఘంలో కేవలం సభ్యుడుగామాత్రం ఉంటూ ఉంటానని అతడు ప్రకటించాడు. కాబట్టి తిరిగి ఎన్నికలు జరగేటంతవరకూ, లేక ఈలోగానే పండిట్ జవహర్లాల్ నెహ్రూకు అధ్యక్షుపదవి స్వీకరించడానికి అవకాశం కలిగితే అంతవరకూ, ఉపాధ్యక్షుడైన షేక్ అబ్దుల్లా అధ్యక్షుడుగా వ్యవహరించవలెనని తీర్మానించడమైనది.

కాని కాశ్మీర ప్రభుత్వము షేక్ అబ్దుల్లాను ప్రజాహిత కార్యములలో పాల్గొన నివ్వకుండా నిర్బంధించి యున్నందున, అతడు విడుదల అయేటంతవరకు అతని స్థానే ఒక తాత్కాలిక అధ్యక్షుణ్ణి నామినేటు చేయవలసిందిగా పండిట్ జవహర్లాల్ నెహ్రూను కోరవలెను."

ఈ తీర్మానాను సారం పండిట్ జవహర్లాల్ నెహ్రూ, డా॥ పట్టాభి సీతారామయ్యగారిని ప్రజామండలి అధ్యక్షుడుగా నామినేటు చేశాడు.

నెహ్రూ ప్రకటన

(1 పేజీ తరువాయి)

నిరంతరముగా మనకు బోధించుటకును మహాత్ముడు అక్రమత్తునకు కావలివాని వలె పనిచేయుచుండెను. కనుక ఈరోజులలో, క్రొత్తసమస్యలను, ప్రధాన సమస్యలను మన మెదుర్కొనుచున్న ఈ రోజులలో చెట్లనుజూచి అడవిని మరచిపోరాదు. గాంధిమహాత్ముడు ఏ స్వాతంత్ర్య మహోద్యమమునకు, ఏ మానవ స్వాతంత్ర్యోద్యమమునకు నడుముకట్టి నిలిచియుండెనో ఆ ఉద్యమమునకు ఆత్మార్పణము గావించుచున్నట్లు ఆ సమయమున మనము ప్రతిన గైకొనవలెను. ఆయనకు అత్యంత ప్రియమైన విధమున మనము ఈపని చేయవలెను. కేకలుపేయుటవల్లను, ప్రదర్శనములు చేయుటవల్లను ఈపని జరుగదు. ఆయనకు అత్యంత ప్రియమైన నిర్మాణ కార్యక్రమమును చేపట్టి మనము ఈమహోద్యమమునకు ఆత్మార్పణగావించు ప్రతిజ్ఞ గైకొనవలెను. ఆయన నాయకత్వమున స్వాతంత్ర్యము మనయింటి గడపదాకా వచ్చినది. ఇంకను అడ్డుకట్టలు, అడ్డంకులుకలవు, కాని శక్తిశాలియగు ఆయన సలహా ననుసరించి మనము ఆభరు చర్యగైకొనెదమనుట నిస్సంశయము." ప్రె.

ఢిల్లీలో ఆశాభావము

1 వ పేజీ తరువాయి

లీగులోనే ఒకవిధమైన నియంతృత్వం బయలుదేరవచ్చు. ప్రత్యేకప్రతిఘటనను ముస్లిములు ఎంతకాలం సాగించగలరనే విషయాన్ని కాలమే నిర్ణయించగలదు.

పైగా, కేంద్రంలో కాంగ్రెసు, లీగుల కొయలిషన్ ఏర్పడినట్లయితే, రాష్ట్రాలలోని లీగ్ మంత్రి వర్గాల పరిస్థితి బలపడడమేగాక, మిగత కాంగ్రెస్ రాష్ట్రాల మంత్రివర్గాలలోకూడా లీగుకు వాటా ఏర్పడవచ్చు.

ఇందువల్ల రాజ్యాంగపరిషత్తులో లీగు-కాంగ్రెసు విభేదాలు సమసిపోవడమే గాక, దేశంలో శాంతిభద్రతలు సైతం ఏర్పడగలవు.

లీగును తమతో కూడదీసుకు రావడానికి కాంగ్రెసు చేయగలిగినదంతా చెప్పి వేసిందని ఇక్కడ కాంగ్రెసు వర్గాల అభిప్రాయం.

సర్ బి. ఎన్. రావు - జిన్నా సమావేశము

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: గవర్నరు జనరల్ రాజ్యాంగ సలహాదార

నేడు నీ పండ్లను మెక్లీన్తో తోమితివా?

ఆహా! వివేకమైన పనే అది



తెమిస్టులం దరిద్రపు స్థోతులం లోన దొరకును.

ఇండియన్ బ్యాంక్ లి

హెడ్డాఫీసు:
"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్స్"
జార్జుటౌన్‌రోడ్, మదరాసు.
లోకల్ ఆఫీసులు:
యెవ్వనేర్. ట్రిప్లికేన్. మైలాపూరు. యెగ్మూరు. క్యాగదాయనగర్. మౌంటురోడ్డు. వరకువాకం.
కొంబాయిలోను, మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాల్లో బ్రాంచిలు వడ్డీఆదాయము కలుగు కాపిటేస్ పథకం వేయబడిన

మొత్తదపము	రు. 68,71,800
వెల్లియినమొత్తదపము	.. 48,90,215
రిజర్వుఫండు	.. 55,00,000
10-6-46 తేదీకి డిపాజిట్లు	17 కోట్లుపైగా

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును
వివరములకు బ్యాంకు యే ఆఫీసునైన వ్రాసి తెలిసికొనవచ్చును.

ఎస్. గోపాల అయ్యర్.
కార్యదర్శి.

V.B. 101

అనసూయ కొండమూలిక

మంచి తరుణం. (రిజిస్టర్డు)
ఉబ్బసవ్యాధికి అమోఘమైన చికిత్స దీనిని ఒకమోతాదు 10-10 46 పౌర్ణమినాడు తీసుకుంటే ఉబ్బసవ్యాధి అంతమొందును. అలహాబాద్ హైకోర్టుజడ్జి ఎస్. కే. దాస్ గారు. ఈ మూలికతో పదిమందిలో తొమ్మిదిమందికి ఉబ్బసరోగము నిమ్మళించిన దని వ్రాయుచున్నారు.
వివరములకు: Mahatma S.K. DAS,
SREE SANT SEWA ASHRAM,
P. O. Chitrakot U. P.

భాగ్య సిరా, 70 ఏళ్ళనుండి షేరు గాంచింది. అనేక రంగులు, అనేక రకాల సిరాలు. వ్రాతకూ, కాపీయింగుకూ, స్టెనోసిలింగుకు మార్కింగుకు రబ్బరు స్టాంపులకు, ఇత్తడి స్టాంపులకు, వ్రేలి ముద్రలకూ దొరకును. బిళ్లలు, పొడి దొరకును. ఫౌంటెన్ కలాలకు మంచిది.

పయిమ్ బచ్చిలాండ్ కరెంసీ విమిటెడ్ పూంచాయి

TGGI 1/346

అనుభవ హెూమెూపతి వైద్య చింతామణి

ఇందు రోగనిదానము, వస్తుగుణదీపిక, చికిత్సావిధానము, ఇంజెక్షన్ వైద్యవిధానము, అనుభవ చికిత్సలు, అనుభవ శస్త్రచికిత్సలు వ్రాయబడినవి. ఈ గ్రంథ సహాయముచే ప్రతివాడు వైద్యము చేసుకొనవచ్చును. విరసాయికరమగు ఔషధములు. స్వల్పధరలు. ఇత్యాది హోమెూపతి వైద్య కళాశాలవారి సాత్యగ్రంథము. దీని వెల రు 5/-లు. ద్వితీయముద్రణము నేడే వెలువడినది.

హెూమెూపతి మెడికల్ హాల్,
కింతాడ కోటపాడు పోస్టు, చోడవరం S. O. విశాఖపట్నం జిల్లా.

రూ. 5000 - బహుమతి

"ఆటోజెన్" (విటమిన్ టానిక్కు) 24 గంటలలో జీవశక్తినీ, జలాన్నీ అద్భుతంగా పెంపొందించును. దీన్ని సేవించిన స్త్రీపురుషులు 15, 20 సంవత్సరములు లేతగా కన్పింతురు. శక్తిహీనత, అల్పజ్ఞాపకశక్తి, శారీరక దౌర్బల్యము, అపరిశుద్ధ రక్తము, చర్మవ్యాధి, నిరుత్సాహము, నిద్రాహీనత—వీటిలో దేనివల్ల బాధపడుచున్నను ఇంగ్లండులో హూపర్ లేబరేటరీ లిమిటెడ్ వారిచే కనిపెట్టబడి, ప్రొఫెసర్ ఏ. సి. పార్కర్ గారి స్వంత అజమాయిషీక్రింద తయారుచేయబడిన ఆటోజెన్ (టానిక్కు) మీకు క్రొత్త ఆశను కలిగించును. మంచి ముఖము, మాంసపుష్టి, రక్తసమృద్ధి, ఎముకపుష్టిలేని లక్షణాలకు, యిది దైవదత్తమైన మహావరముగా పనిచేసినది. ఆటోజెన్ వుపయోగించడంవల్ల నీస్వరూపంలో ఆకస్మికమైన మార్పును చూడగలవు. ఇది ముఖలావణ్యమును పెంచి, తూకమును హెచ్చించి, నేత్రములలో క్రొత్త కాంతిని నెలకొల్పి, చెక్కిళ్ల లోనూ, పెదవుల లోనూ గులాబిరంగును చేకూర్చును. అతి దుర్బలుడుకూడా అనుదినమూ 1 పౌను చెన్నను తిని అరిగించుకొనుటకు తగినంత ఆకలిని పెంపొందించును. గొప్పశాస్త్రవేత్తలు అనుభవశాలులైన వైద్యులూ, యీ ఔషధప్రభావమునకు ముగ్ధులైనారు. దీన్ని పుచ్చుకొన్న శతవృద్ధు యువకుడైనాడు. నీవు మరీ సన్నగావుంటే యిది పుచ్చుకొనుట మొదలుపెట్టిన వారములోజులలో నీ తూకము 5 నుండి 10 పౌనుల వరకు పెరుగును. మృగులమై నవనవలాడే నీ చిన్ననాటి చర్మసౌకుమార్యమును సంపాదించగలవు. వెంటనే 'ఆటోజెన్' సేవించుట ఆరంభించి, బలిష్ఠుడవై ఆరోగ్యశాలివై యువకుడవై శతాయువుకమ్ము.

'ఆటోజెన్' సామర్థ్యాన్ని బలపరుస్తూ యివ్వబడిన యోగ్యతాపత్రికలు, అసత్యములని ఋజువుపరచువారికి రూ 5,000 బహుమతి యివ్వబడును. పుచ్చుకోవలసిన పద్ధతులతో కూడా సీసా 1 కి వెల రూ 5 మాత్రమే. (ప్యాకింగు, తపాలా ఖర్చులు ప్రత్యేకము) ఆర్డరు పంపునపుడు ఆంగ్లములో మీ పేరు, చిరునామా స్పష్టముగా పెద్ద అక్షరములతో విడిగా వ్రాయుడు.

పెద్ద కెమిస్టులందరి వద్దను, స్టోరులలోను దొరకును.

గమనిక:—ఏకారణము వల్లనైనా, మీ కెమిస్టు, "ఆటోజెన్" మీకు అందించలేకపోయినచో, సరాసరి మా యీక్రింది ఇండియా ఆఫీసుకు వ్రాయుడు.

THE OTOGEN DEPOT,
India Office,
27, Nicholson Road, LAHORE.

దక్షిణ కనరా గ్రామ కమిటీల ఎన్నికలు

దరఖాస్తులు త్రోసివేస్తూ హైకోర్టులో ఉత్తరువు

మదరాసు, సెప్టెంబరు 18: దక్షిణ కనరాలో ధాన్యసేకరణ నిమిత్తం ఎన్నికల మూలాన ఏర్పరచిన జిల్లాగ్రామ కమిటీలను ప్రభుత్వం తిరిగి వేరొక ఉత్తరువుద్వారా రద్దుచేయడమూ వాటిబదులు వేరేకమిటీల స్థాపించుటకు తలపెట్టడమూ చట్టవిరుద్ధమనీ, ఆ ఉత్తరువు రద్దుచేయాలనీ ప్రభుత్వంమీద పర్టిషోరారీ ఉత్తరువు కోరుతూ మదరాసు హైకోర్టులో తేబడిన రెండు దరఖాస్తులను శాశ్వతిక ప్రధానన్యాయమూర్తియును న్యా॥ రాజమన్నార్ గారును ఈవాళ త్రోసివేశారు. గత జూన్ 11 వ తేదీని గ్రామతాలూకాజిల్లాకమిటీలను ధాన్యసంగ్రహణ కార్యములు జరుపుటకై ఏర్పరచమని ప్రభుత్వం చేసిన ఉత్తరువు ప్రకారం ఎన్నికలు జరిగి సక్రమంగా పై కమిటీలు ఏర్పడ్డాయనీ వాటిని రద్దుచేసి కొత్తగా ఎన్నికలు జరుపుటకు ఉత్తరువు చేయడం చట్టవిరుద్ధమనీ దరఖాస్తులలో ఆక్షేపించబడెను. ఈ కమిటీలకు శాసనబద్ధమైన హోదా లేదనీ అవి సలహా సంఘాలుమాత్రమేయనీ అంటువల్ల ఒకపుడు ఏర్పడినవాటిని రద్దుచేసి తిరిగి కొత్తవాటిని స్థాపించుటయందు ప్రభుత్వముతన అధికారము ఏమాత్రం అధిగమించలేదనీ యీ కారణాలవల్ల పర్టిషోరారీ ఉత్తరువు యివ్వ వీల్లేదనీ న్యా॥ వాడ్సువర్తు గారు తీర్పులో అభిప్రాయం తెలిపారు.

శ్రీ పి. రామమూర్తి బెయిలు దరఖాస్తు

మదరాసు, సెప్టెంబరు 18: మధురలో సెప్టెంబరు 5 వ తేదీని క్రిమినల్ ప్రొసీజరుకోడు సెక్షను 107, 1 క్లాజుల క్రింద అరెస్టుఅయి నిర్బంధములో నుంచబడియుండే కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. రామమూర్తియొక్క బెయిలు దరఖాస్తు విషయంలో తనకు జూరిస్డిక్షను లేదని మధురజిల్లాజడ్జి దరఖాస్తును నిరాకరించాడు. ఆ ఉత్తరువు విషయంలో ఇపుడు ఒక రివిజను దాఖలుచేస్తూ బెయిలు ఇవ్వాలని ఆయన తరఫున హైకోర్టులో దాఖలు అయిన దరఖాస్తును న్యా॥ హాన్యోలీగారు విచారణకు తీసుకొని సెప్టెంబరు 20 వ తేదీకి వాయిదా వేశారు.

ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల కార్యవర్గ సభ

ఇటీవల చెన్నపురి ఆంధ్రమహాసభలో శ్రీ వార్ల వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగిన ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల కార్యవర్గ సభలో యీక్రిందితీర్మానాలు ఆమోదింపబడినవి. సభవారు గత సమావేశంలో గావించిన తీర్మానం మేరకు ఆంధ్రపత్రిక ఆంధ్రప్రభ యజమానులు సంపాదకీయవర్గంలోని వారికి వందరూపాయలు కనీస జీతం ఏర్పాటుచేసినందుకు సంతోషం తెలిపి అలాచేయని యితర పత్రికలు కూడా ఆ ప్రకారం చేయాలని కోరారు.

పొరుగూళ్ల విలేఖరుల పారితోషికముల విషయమై కార్యదర్శి శ్రీ యస్. వి శేషయ్యగారు నివేదించిన సంగతులను కమిటీవారు విన్నమీదట యీ విషయమై పత్రికా కార్యకర్తలను కలుసుకోటానికి శ్రీ వార్ల వెంకటేశ్వరరావు శ్రీ. యస్. వి శేషయ్య, శ్రీ హెచ్. వెంకన్నగార్లుగల ఒక ఉపసంఘమును నియమించారు.

ప్రజాప్రభుత్వం అధికారంలోకివచ్చినందుకు సంతోషం వెల్లుపుతూ ప్రభుత్వానికి పత్రికలకు పన్నిహితసంబంధం ఉండడం అవసరమనీ అందుకుగాను వెనుకటి పత్రికా సలహాసంఘాన్ని ఎత్తివేసి యపిలో ఉండేమాదిరి పత్రికా సమాలోచక సంఘమొకటి ఏర్పాటు చేయాలనీ దానిలో పొరుగూర్ల పత్రికలకుకూడా ప్రాతినిధ్యం ఉండాలనీ కోరారు.

బెజవాడలోని "ప్రజాశక్తి" పత్రికపై నైజాంప్రభుత్వం విధించిన ఆంక్షను నిరసిస్తూ ఆ ఉత్తరువు రద్దు చేయాలని కోరారు.

శ్రీ శేషయ్యగారు అతిథులకు వందనములు తెలియజేసి అల్పాహారవిందుతో సత్కరించారు.

మిల్లుగుడ్డల రేషనింగు

దీపావళిపండుగ సందర్భంలో బియ్యం రేషనుకార్డు చూపేవారికి యిచ్చే మిల్లుగుడ్డ రకాలలో (1) బూడిదెరంగు రుజ్రీ గుడ్డ (2) పోలెండు (3) కాకి (4) ఆకుపచ్చ డ్రిల్లుగుడ్డ చేరవని రాష్ట్రీయ చౌకసైలు కమిషనరు ప్రకటిస్తున్నాడు.

మదరాసు నిశ్శబ్దవిద్యాలయం

ప్రాచ్యబిరుదములు నేత్ర చికిత్స, ప్రసూతి చికిత్సల బిరుదములు, రాజకీయ అర్థశాస్త్రములు, భారత సంగీత, యిత్యాది విషయాల బిరుదములు నివ్వటానికి మదరాసు సెనేటు ప్రత్యేకసభ నవంబరు 7 వ తేదీ ఉదయం 10-30 గంటలకు సెనేటు భవనంలో జరుగును.

భక్తియోగ ఉపన్యాసాలు

మదరాసు, సెప్టెంబరు 17: శ్రీ వోరు గంటి నరసింహయోగిగారు రెండురోజుల నుండి ధ్యానయోగము, సద్గురు శక్తిపాతము మొదలగు విషయములగూర్చి 89, సర్ త్యాగరాజారోడ్డు, త్యాగరాజన కళలో ఉపన్యసించుచున్నారు. వీరు ఇంక పదిరోజులవరకు ప్రతి సాయంకాలము 6 గంటలనుండి అనేక విషయములపై ఉపన్యసింతురు. ఓ. వి.

తిరుపతి గొడుగుల ఊరేగింపు

తిరుపతి గొడుగులు శుక్రవారం 20 వ తేదీని ఉదయం 6 గంటలకు పెరంబూరులో మధ్యాహ్నం 3 గంటలకు వ్యాపారపాడిలో ఊరేగును.

'డాక్టర్ పట్టాభిగారిని రాష్ట్రపతిగా ఎన్నుకోవాలి'

గాంధిజీకి బందరు పౌరుల విజ్ఞప్తి

బందరు, సెప్టెంబరు 17: డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యపంతులు గారు, దేశానికీ, కాంగ్రెస్ ఆశయానికీ చిరకాలనగా చేసినఅనుపమానమైన సేవను పురస్కరించుకొని, ఈసారివారిని రాష్ట్రపతిగా ఎన్నుకోవలసిందని గాంధిజీకీ, అ. భా. కాం కమిటీకీ విజ్ఞప్తిచేస్తూ నేడు ఇక్కడ శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రిగారి అధ్యక్షతను జరిగిన పౌరుల సమావేశంలో ఒక తీర్మానం చేయబడింది.

స్వ. వి.

మలబార్ స్పెషల్ పోలీసులపై ఛార్జిషీట్లు

బందరు, సెప్టెంబరు 17: కన్నవరం గ్రామస్థులను కొట్టిన నేరానికిగాను 21 మంది మలబార్ స్పెషల్ పోలీసులపై మూజిస్ట్రేటు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటువద్ద ఛార్జిషీట్లు దాఖల్ చేయబడినాయి.

(స్వ. వి.)

ఆదోని రేడియోవద్ద వార్తలు వినరాదు

మదనపల్లి, సెప్టెంబరు 18: ఆదోనిలోని పబ్లిక్ మునిసిపల్ రేడియోవద్ద ప్రజలెవరూ వార్తలు వినకూడదని స్థానిక డిప్యూటీ కలెక్టరు ఉత్తర్వువేశాడు. వందలాది హిందువులు, ముస్లిములు అక్కడచేరి ప్రతిరోజూ వార్తలు వింటుంటారు. ఆ వార్తలు వినడంవల్ల మతకలహాలు చెలరేగి ప్రజాశాంతికి భంగం కలుగుతుందేమోనన్న ఉద్దేశంతో ఈ నిషేధాజ్ఞను అమలుపరిచారు.

స్వ. వి.

ఆంధ్రమహాసభ స్థాయిసంఘ సమావేశం

గుంటూరు, సెప్టెంబరు 17: ఆంధ్రమహాసభ స్థాయిసంఘ సమావేశం ఈ నెల 28-వ బల్లారిలో జరుగుతుందనీ, 25-న గుంటూరులో జరుగుతుందని శ్రీ పశింపల్లి నరసింహారావుగారు చేసిన ప్రకటన అక్రమమైనదనీ ఆ ప్రకటన చెయ్యడానికి ఆయనకు ఎట్టి అధికారమూ లేదనీ, బల్లారి సమావేశంలో ఆయన ప్రతికూలవ్యాల విషయం ఆలోచింపబడుతుందనీ, సభ్యులందరూ తప్పక హాజరు కావడం అవసరమనీ ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి జి. వి. పున్నయ్యశాస్త్రిగారు ప్రకటిస్తున్నారు.

గౌ॥ కూర్మయ్యగారి సంచారం

గౌ॥ కేసుల కూర్మయ్యగారు 19 వ తేదీ సాయంత్రం స్పీకరు శివమణ్ముగంగారితో సహా బయలుదేరి మాడిశాలా గూడూరు హరిజనులు-భూముల తగాదాను పరిశీలించి నుర్నాడు మామిళ్లపల్లి హరిజనాలయ ప్రవేశోత్సవంలో పాల్గొంటారు. 20 సాయంత్రం బెజవాడలో ఎక్స్‌ప్రెస్ అందుకొని ఢిల్లీ వెడతారు. జగజ్జీవనరాం గారిని చూసి అఖిలభారత హరిజనాభ్యుదయ ప్రణాళికను, పటేల్ గారిని చూసి ఆంధ్ర రేడియోస్టేషను, అధిక రేడియో సెట్ల వ్యాప్తి గూర్చి చర్చిస్తారు.

ఫిర్కా ఆఫీసర్ల ఉద్యోగాలు

27 వ తేదీ ఛార్జిలీసుకుంటారు

గ్రామాభ్యుదయ ప్రణాళిక నమలు పరచుటకు నియమించబడిన ఫిర్కా ఆఫీసర్లు ఇక ప్రధాని ఆమోదాన్ని పొందడమే తరువాయి అనీ, ఈనెల 27 వ తేదీన ఛార్జి తీసుకుంటారనీ తెలుస్తోంది.

పొగాకు పంట

గత మూడేళ్లలో పొగాకుపంట వాటి నవారు ఈ ఏడాది వేసినట్లయితే ప్రభుత్వం చర్యతీసుకొనరాదని రైతుల కోరికందువల్ల ఆవిధంగా చర్యతీసుకొనరని ప్రభుత్వ ప్రకటన చెబుతోంది.

కర్నూలు జిల్లాలో మద్యనిషేధం

ప్రధాని ప్రారంభోత్సవం చెయ్యవచ్చు

ఢిల్లీనుంచి వస్తూ అక్టోబరు మొదటి తేదీన నంద్యాలలో దిగి ప్రధాని ప్రకాశంగారు మద్యనిషేధ ప్రారంభోత్సవం చేస్తారనీ, తర్వాత ఎర్రగుంటపాలెం రెండవ తేదీన సురవాగెడ్డిపాలెం గ్రామాలకు గూడా వెళ్లవచ్చునని తెలుస్తోంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు అనంతపురంజిల్లాలో అక్టోబరు మొదటి తేదీన మద్యనిషేధోత్సవం ప్రారంభిస్తారని తెలుస్తోంది.

ఆంధ్రమహిళా కాంగ్రెస్‌సభ

మద్రాసు, సెప్టెంబరు 15: ఆంధ్రరాష్ట్ర మహిళా కాంగ్రెసుసంఘ ప్రధాన కార్యదర్శిని శ్రీమతి అన్నే శ్రీరాజ్యం గారు యిలా వ్రాస్తున్నారు.

సెప్టెంబరు 29, 30 తేదీలలో నెల్లూరులో జరగబోయే కాంగ్రెసు మహిళా మహాసభకు ప్రతినిధులుగా వచ్చేవారు ఆహ్వానసంఘం అధ్యక్షురాలు కస్తూరీదేవి విద్యాలయము, నెల్లూరు నకు ముందుగా తెలుపవలెను. తీర్మానములు గూడ 25 వ తేదీ లోపుగా తెలుపవలెను. రాజకీయ కళాశాలలో చేరగోరు విద్యార్థినులు యీ సభకు రావడానికి అనువుగా యీవిధంగా ఏర్పాటు చేయబడ్డాయి.

రాజమహేంద్రవరం

సెప్టెంబరు 15 తేదిని డాక్టరు బి. వి. నారాయణస్వామినాయుడుగారు గౌతమీ వ్యాయామ కళాశాలను పునర్నిర్మించి అమోదశ్రీ చిలకూరి వెంకట్రావుగారి యాజమాన్యమున జరుగుచున్న పనిని చూచి ఎక్కువగా సంతసించిరి.

15 తేది సాయంకాలము డాక్టరు బి. వి. నారాయణస్వామి నాయుడుగారి గౌరవార్థము శ్రీ యం. వెంకటకృష్ణయ్య నాయుడుగారు అల్పాహారవిందు చేసిరి.

* * *

ఆంధ్ర ఇన్‌స్టిట్యూటు ఆఫ్ పబ్లిక్ ఎఫయిర్సు ఆఫీసుయొక్క ప్రారంభోత్సవమును 14 వ తేది ఉదయము శ్రీ వి. వి. గిరిగారు జరిపిరి. ఈ సంస్థకు చెందిన ఆంధ్ర ఫ్లడీ సర్కిలు ప్రారంభోత్సవమును డాక్టరు బి. వి. నారాయణస్వామినాయుడుగారు జరిపిరి.

చుట్ట, సిగరెట్ట, బీడీ వర్తకం వద్దు. మన శ్రీ వంక జగన్నాథశాస్త్రిగారి రొక్క మెంపోరాండము మంత్రి శ్రీ వి. వి. గిరిగార్కి 14 వ తేదిని సమర్పించిరి.

GONORRHOEA
7 దినములలో కడుపుమీదనున్న లేదా ఉబ్బు వాతము నివారింపబడును.
డాక్టర్ యస్. కె. చౌదరి,
ఎం ఆర్. ఎ. యస్. (లండన్) వారసీ హోమ్యపతి
33/9, సుబేంద్రూర్ మెయిన్ రోడ్డు. కలకత్తా.

13-9-46 నుండి

మద్రాసు పారగన్‌లో

మాయా - మచ్ఛీంద్ర

రోజుకు మూడాటలు

సిటి రిలీజు, బోరాఫిలింసు మద్రాసువారిద్వారా

కడుపు నొప్పులను వెంటనే పోగొట్టుకొనుము

భోజనానంతము, ఆజీర్తి, కడుపుబ్బరము. పిత్తము గుండెమంట, కడుపునొప్పులతో బాధపడ నవసరములేదు దానికి చికిత్స హ్యూలెట్సు మిక్చర్ (Hewlett's Mixture)లో కలదు.

మీరు తిన్న ఆహారము సుఖముగా జీర్ణము గావించి పిత్తము, గుండెమంటలు పోగొట్టి, కడుపుబ్బరము తీసివేయుటకు తోడ్పడు ద్రవ్యములు హ్యూలెట్సు మిక్చర్(Hewlett's Mixture)లో కలవు.

ఇదివరకు బాధపడిన వేనకు వేలమంది, హ్యూలెట్సు మిక్చర్ (Hewlett's Mixture) అత్యద్భుత గుణములను పొగడియున్నారు. వారి కిది స్వయానే గుణపరిచినది. భోజన మనగానే భయముపేయుటకు తిదులు సంతోషదాయకముగా నుండునట్లు చేసినది.

నేడు హ్యూలెట్సు మిక్చర్ (Hewlett's Mixture) తీసుకొని, మీ కడుపునొప్పులు శాశ్వతముగా యిట్లు విదాకల యగునో చూడుడు అయితే అనేకులు కేవలము హ్యూలెట్సు మిక్చర్ (Hewlett's Mixture) మాత్రమే కొని వాడుదు.

హ్యూలెట్సు మిక్చర్
4 ఔన్సులు 10 ఔన్సుల సీసాలలో దొరకును.

బ్యాండుమీదను, సీసామీదను రిజిస్టర్డు ట్రేడ్ మార్కు చూడుడు.

HEWLETT'S MIXTURE
In 4 oz. & 10 oz. Bottles

ఇతరవాటిని మించివున్నది



విల్సు "బర్కిలీ" సిగరెట్ల నాణ్యము గూడి ఇతరవాటిని మించియున్నది. ఇదివరకే దురు వాడకయుండిన నేడు వాడిచూడుడు.

WILLS'S
Berkeley
CIGARETTES

10 సిగరెట్లు 5 అణాల లోకల్ పాకెట్టు వున్న రోజు అదనము.

W. D. & H. O. WILLS. BRISTOL & LONDON. BK/1F

రైల్లో పంపించే సరుకులు

సరిగా ప్యాకింగుచేయక సరియైన చిరునామా వ్రాయని సామానులు చెడి, నష్టమై పోవును.

. . . . . కనుక దయవుంచి

* సూటూలు సామానులు ఎత్తి దింపుటకు వీలుగా భద్రముగా ప్యాకింగు చేయుము.
* కన్‌సైన్మెంటులో ప్రతి ప్యాకేజీకి విస్పష్టముగా పెద్ద అక్షరములతో కన్‌సైనీ పేరు, దస్కతు, ప్రత్యేక గుర్తులు వ్రాయుము.
* ప్యాకేజీలపై పూర్తిగా చిరునామా వ్రాసి, రైలు మార్గము, గమ్యస్థానము చూపుము.
* కన్‌సైనరయొక్కా, కన్‌సైనీయొక్కా, పూర్తిపేరు, చిరునామా గల నకలు కాగితములను ప్యాకేజీలో పెట్టుము.
* పాత గుర్తుల నన్నిటిని పూర్తిగా తుడిచివేయుము.
* పూర్తి వాగన్ సామానైనయెడల, పంపువారియొక్క, తీసుకొనువారియొక్క పేరుగల చీట్లు ఆ వాగను లోపలగానీ, తలుపుదగ్గరగా నున్న ప్యాకేజీలపై గాని యున్నవని ధృవపరచుకొనుము.
* పూర్తి వాగనులలోని సామాను ఆహారధాన్యములు గాని, పంచదార గాని అయిన యెడల వాగను తలుపులదూరముగా పంచులను వుంచుము. మధ్య నున్న ప్రదేశమును డన్నేజి (Dunnage)తో నింపుము. పెద్దస్టేమనులో స్టేమను మాస్టర్లు గడ్డిమోపులు, బుల్లీన్ పప్పు యిచేయుగలరు.
* గమ్యప్రదేశమునకు, ఒకటికన్న ఎక్కువ స్టేమను లున్నయెడల, ఏ స్టేమనులో ఆ సామాను దింపవలసి యున్నదో ఆ స్టేమను పేరు రైల్వే రశీదులమీదా, ప్యాకేజీలమీదా వున్నదో లేదో చూడుము.
* కన్‌సైన్మెంటు నోట్లు పూర్తివివరములతో సరిగా స్పష్టముగా వ్రాసిగాని, టైపు చేసి గాని పంపుడు.

మాకు మీరు సహాయ మొనర్చినచో, మేము మీకు సహాయ మొనర్పగలము.

బి. ఎన్. ఆర్.

మొక్కజొన్న వండుకాలు

రుచికరమయిన పిండివంటలకు

మొక్కజొన్న పిండిని ఇతర ధాన్యాలతో, తిండిగింజలతో చేర్చి ఇడ్లీ, దోసెలు, బజ్జీలు, బోండాలు, ఇంకా ఇష్టమైన తదితర పిండి వంటలు చేసుకొంటే, చాలా బాగుంటవి.

గుగ్గిళ్ళు

ఉపయోగించవలసిన పదార్థాలు దక్షిణఇండియా కొలత

జొన్న	...	¼ ఆళాకు
డాల్డా	...	½ చిన్న చెంచా
ఆవాలు	...	¼ చిన్న చెంచా
మినపప్పు	...	¼ చిన్న చెంచా
ఎండుమిరపకాయలు		ఒకటి
ఉప్పు	...	⅛ చిన్న చెంచా
నీళ్లు	...	1¾ ఆళాకులు

పాకవిధానము :—

(1) ఒకరాత్రి జొన్నలను నీళ్ళలో నానేసినతర్వాత 45 నిమిషాలు 1¾ ఆళాకు నీళ్ళలో ఉడకపెట్టాలి
(2) మిరపకాయలను చిన్నముక్కలుగా కొయ్యాలి. నిప్పు మీద పెనంపెట్టి, ఆవాలు, మినపపప్పు వేగించాలి.
(3) మిరపకాయలుకూడ పెనంలో వేసి యింకో నిమిషం వేగ నివ్వాలి.
(4) ఉడకబెట్టిన జొన్నలను కలపాలి.
(5) నాలుగైదు నిమిషాలు పెనంమీద వేగిన తర్వాత భోజనానికి తయారవుతుంది. తురిమిన కొబ్బరి కూడ కొంచెం కావాలంటే కలుపుకోవచ్చు.

మద్రాసు గవర్నమెంటు, డైరెక్టర్ ఆఫ్ యిన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిసిటీవారిచే ప్రకటింపబడినది.

పుకార్ తరువాత మరొక ఉత్తమచారిత్రక చిత్రరాజము.
దర్శకశ్రేష్ఠుడైన సోరాబ్ మోడి తయారుచేసిన
మినర్వా వారి
ఏక్-దిన్-కా-సుల్తాన్
(ఉర్దు)
(మెహతాబ్, వస్తి)
పేరు ప్రఖ్యాతులుగల చిత్రము.
మీ అభిమాన థియేటరు
మదరాసు
వెల్లింగ్‌టన్‌లోనికి
వచ్చుచున్నది.
(ఎఫ్. ఎఫ్. సి. వారి విడుదల.)

భారతదేశంలో యంత్ర పరిశ్రమాభివృద్ధి

సి. రాజగోపాలాచారిగారి యుపన్యాసము

ఢిల్లీ, సెప్టెంబరు 17: ఈ సెప్టెంబరు 16 లేదీ 17 లేదీలయందు ఢిల్లీలో పారిశ్రామిక శాస్త్రీయ పరిశోధకసామంతమండలియున్న దాని సలహాసంఘమున్న సమావేశమైనవి. ఈ సమావేశమునకు ఇండియాప్రభుత్వ పారిశ్రామిక శాఖామంత్రియగు సి. రాజగోపాలాచారిగారు అధ్యక్షత వహించి తమ అధ్యక్షోపన్యాసములో ఈ క్రిందివిషయములను చెప్పిరి.

ప్రస్తుత ప్రభుత్వ పరిపాలనయందుగాంధి మహాత్ముని ఆధ్యాత్మిక ధర్మసూత్రములు మార్గదర్శకములుగా నున్నమాట నిజమే. కాని, యంత్రాగారపరిశ్రమాభివృద్ధికి గాంధిమహాత్ముడు విముఖుడని భావించుట మాత్రము దుర్భ్రమ మీదు మిక్కిలి అట్టి అభివృద్ధి కావలెనని మహాత్ముడు పట్టుదల వహించి కోరుచున్నాడు. కాని యితర దేశాలపద్ధతులనుమనము అంధప్రాయముగా అనుకరింపకూడదు. ఆదేశాలలో ఏర్పడిన పరిస్థితులకు మన దేశపరిస్థితులకు చాలా వ్యత్యాసమున్నది. మనదేశములో గ్రామజీవితము పురాతన సంప్రదాయ సిద్ధమైనది. దానిని మనమెంతమాత్రము చెడగొట్టకూడదు.

ఈ శాస్త్రపరిశోధక పారిశ్రామిక పరిశోధకమండలి యంత్రపరిశ్రమలకు సర్వమైన సహాయము చేయవలెను. భారతదేశము తనకు కావలసిన ఆహారపదార్థములకై యితర దేశాల మీద ఆధారపడియుండుట చాలా శోచనీయము. అన్నవస్త్రముల విషయములో మాత్రము మనము అన్యదేశాల నాశ్రయించుకొని యుండకూడదు. అందుకు సాధనభూతముగా దేశములో యంత్రపరిశ్రమల వృద్ధికావలెను. అట్టి యంత్రగారాభివృద్ధి ముమ్మందుగా ప్రోత్సహింపబడును. మన దేశంలో పరిశ్రమలను పెంపొందించు సందర్భములో మన జనసంఖ్యలను మన గ్రామములలోని వస్తు సంపదను గ్రామస్థుల అవసరములను బాగా గమనించాలి. అయినప్పటికీ, శాస్త్రపరిశోధనలను సర్వతోముఖముగా సాగించుచునే యుండవలెను. శాస్త్రవేత్తలు శాస్త్రజ్ఞానాభివృద్ధినే ప్రధానంగా గ్రహించవలెను. గాని, రాజకీయ వ్యవహారవేత్తల అభిమతములను బట్టి ప్రవర్తిస్తూ ఉండకూడదు.

ఈ శాస్త్రపరిశోధకమండలివారు ఆటంశక్తి పరిశోధకులను (పరమాణుశక్తి పరిశోధకులను) కూడా చేయుటకు పూనుకొనవలెనని యీ పరిశోధకమండలి తాలూకు సలహాసంఘమువారు సూచించిరి. అందుకొరకై కొన్ని పరిశోధనకార్య ప్రణాళికలు తయారుచేయబడెను. బొంబాయిలోనున్న తాతా పరిశోధనాగారమునందు ఈ పరిశోధన జరుగవలెననియు, బోసుపరిశోధనాగారమునందు పదార్థశాస్త్రమునకు సంబంధించిన న్యూక్లియర్ ద్రవ్యబీజపరిశోధన ప్రొఫెసరు యం. యస్. సాహాగారిచే జరుపబడవలె ననియు సూచింపబడెను. ఈ పరిశోధనల కన్నింటికి రూ. 2,60,000 ఖర్చు అగునని అంచనా వేయబడెను.

ఇంధన పదార్థముల గూర్చిన పరిశోధనాగారమునున్నూ, ఖనిజ పరిశోధనాగారమునున్నూ భారతదేశములో ఏర్పాటు చేయవలెను.

ఇంధన పరిశోధనాగారము ధనబాదు సమీపంలో దిగ్వాజ్‌లో రూ. 14 లక్షల పెట్టుబడితో ఏర్పాటుచేయబడును. ఖనిజ శాస్త్రపరిశోధన జెమైదుపూరులో రూ. 42 లక్షల 80 వేల ప్రారంభ ఖర్చుతో నెలకొల్పబడును. ఈ పరిశోధనాగారములను నిర్మించుటకు శిల్పవేత్తలు ప్లానులను తయారు చేస్తున్నారు.

నేషనల్ కెమికల్ లాబొరేటరీని పూనాలో ఏర్పాటుచేయుటకు బొంబాయి గవర్నమెంటు అనుమతించెను. ఈ ప్రతిపాదనా భవన నిర్మాణములకై కావలసిన భూమిని యీ శాస్త్రపరిశోధనా మండలికి బొంబాయి గవర్నమెంటువారు ఒప్పగించెదరు.

రెండు సంవత్సరముల యుద్ధమునకు సరిపోవు మందుగుండు

అమెరికాకు కలదని అంచనా

వాషింగుటన్, సెప్టెంబరు 17: ఒక గొప్పయుద్ధ మేదైనను వచ్చిన యెడల రెండు సంవత్సరములు పోరాడుటకు కావలసిన మందుగుండు సామగ్రి అమెరికాలో నిలువచేయబడియున్నదని యుద్ధకార్యాలయాధికారులు అంచనా వేసియున్నారు. భవిష్యత్ యుద్ధములలో అటామిక్ బాంబు అత్యంత ప్రాముఖ్యము వహింపనుందుటచేత పాతబడిపోయిన ఈ యుద్ధసామగ్రి అసలు ఉపయోగపడునా యను సంశయ మేర్పడియున్నది.

[ఇండియా ప్రెస్ సర్వీస్]

రాజ్యాంగ పరిషత్తు

తాత్కాలిక అధ్యక్షుని నియామకము

ఢిల్లీ, సెప్టెంబరు 17: రాజ్యాంగ పరిషత్తు డిసెంబరు 9 తేదీని ప్రారంభము కావలెనని తేది నిర్ణయింపబడినది. సభను ఉపక్రమించుటకు కొన్ని ముఖ్యమైన ప్రారంభ విషయములను పరిష్కరించవలసియున్నది. ఈ విషయములను గూర్చి ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారు.

తాత్కాలికముగా సభను ఉపక్రమించుటకొక సద్యః సభాధ్యక్షుని నియమించవలసియున్నది. రాజ్యాంగ పరిషత్సభ్యులలో అత్యధిక వయోవృద్ధులైన వారు యిటువంటి సభలకు ప్రారంభ అధ్యక్షులుగా నియమింపబడుట ఒక ఆచారముగా నున్నది. లేదా రాష్ట్రీయ మంత్రులలో అందరికంటె ఎక్కువ వయోవృద్ధులైన వారినే ఎన్నుకోవచ్చును. లేదా ఎక్కువ సార్వీసుగల న్యాయమూర్తినైనా నియమించవచ్చును లేదా ప్రీవీ కవున్సిలరునైనా నియమించవచ్చును. ఆ విధంగా ఎవరినైనా సద్యః సభాధ్యక్షునిగా నియమిస్తే అతడు ప్రారంభ సమావేశానికి అధ్యక్షత వహించగలడు. ఆ ప్రారంభ సమావేశములో రాజ్యాంగ పరిషత్తుకు స్థిరమైన అధ్యక్షుని ఎన్నుకొనుట జరుగును. ప్రస్తుతం రాజ్యాంగ పరిషత్తు వ్యవహార సలహాదారు యీసభకు కావలసిన ఏర్పాటు లన్నియు చేయుచున్నాడు. అనేక రాజ్యాంగవిధానములకు సంబంధించిన విషయ వివరములను అనేక దేశాల రాజ్యాంగ చరిత్రలను యీతడు రాజ్యాంగ పరిషత్సభ్యులకు ఉపయోగపడు నిమిత్తమై సేకరించుచున్నాడు.

కొన్ని గ్రంథాలు భారతదేశంలో లభించలేదు. అందువల్ల అమెరికానుండియు ఆస్ట్రేలియానుండియు తెప్పించుచున్నారు.

ఢిల్లీలోనున్న ఆస్ట్రేలియా ప్రతినిధి ద్వారాను, అమెరికా ప్రతినిధిద్వారాను ఆ యా ప్రభుత్వముల తాలూకు గ్రంథ భాండారములనుండి అరువుగా తెప్పించుచున్నారు.

మదరాసు రేడియో

సెప్టెంబరు 21 శనివారము

(వి. యు. యం. 211 మీ) ఉ॥ 7-30 ఆర్. సరస్వతి. 8-0 ఆంగ్లమున వార్తలు. 8-15 టాకీ రికార్డులు. 8-30 యస్. కంకరన్: మ॥ 12-30 వాద్యసంగీతంరికార్డులు. 1-0 మహిళామండలి. 1-30 ఆంగ్లమున వార్తలు. 1-40 రికార్డులు. 2-5 గోటు వాద్యం. సా॥ 4-30 యస్. పార్థసారథి నాయుడు (సాక్సోఫోన్) 5-30 వై. ఎస్. శ్రీనివాసమూర్తి. 6-0 ఆంగ్లమున వార్తలు. 6-20 శారదా రాజధూమణం. 7-0 గోష్ఠిగానం. 7-15 రికార్డులు. రా॥ 7-45 టి. ఆర్. మహాలింగం (మురళి) 9-0 ఆంగ్లమున వార్తలు. 9-40 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-10 మ॥ 2-5 సా॥ 7-15 తెలుగులోవార్తలు సా॥ 6-30 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 7-30 రికార్డులు.

తిరుచినాపల్లి

సా॥ 5-0 టి. జి. విశ్వనాథభాగవతర్ 7-0 టి. టి. సరస్వతి. రా॥ 7-45 మదరాసులోవలె. 9-45 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, సెప్టెంబరు 19:

బంగారు- కండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1 కి ఎడ్వర్డు బొమ్మ కల 68-0-0 పెట్లాబంగారు తులం 100-0 0 మూసబంగారు 99-0-0 నీమ కండి తులము 100 కి (రెడి) 166 0-0 తులం కండి 1 కి 1-12-0

వేలం నోటీసు

మంగళగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి తాలూకు ఆలయం ఎదుటనున్న చింతలతోపునందు నివాసయోగ్యమైన ప్లాట్లు ఏర్పాటుచేయబడియున్నవి. సదరు ప్లాట్లు ది 30-9-46 తేదీన బహిరంగముగా దేవాలయంవద్ద వేలం వేయబడును. వివరములు దేవస్థానం ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

కొడాలి వెంకటరత్నంచౌదరి,
ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ.
మంగళగిరి దేవస్థానం, 28-8-46.

కావలెను

కృష్ణాజిల్లాబోర్డు క్రిందనున్న బోర్డు హైస్కూల్ మరియు లోయర్ ఎలిమెంటరీ, బాలబాలికా పాఠశాలలలో నెల 1-1 రు. 25-2/2-45 జీతమున్ను, 16 కరువు బత్తెము మీద సెకండరీగ్రేడు టీచర్లుగా పనిచేయుటకు, సెకండరీ గ్రేడు ట్రయినింగు అయి, పూర్తి యోగ్యతలు గల స్త్రీ పురుషుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఎస్.ఆర్.వై.జి. ప్రసాద్ బహదూర్
వైస్ ప్రెసిడెంటు, కృష్ణాజిల్లాబోర్డు.

చిట్ కండరు నోటీసు

బాపట్ల తాలూకాలోని పెరలి మురుగుకాలువను, (1) 5-వ మైలు నుండి 6-వ మైలువరకు, (2) 6-వ మైలు నుండి 7-వ మైలు వరకు వెడల్పుచేయుటకు

బాపట్ల తాలూకాలోని పెరలి డ్రెయిన్- రొంపేరు డ్రైనేజి స్కీము (1) 5-వ మైలు నుండి 6-వ మైలు వరకు, (2) 6-వ మైలు నుండి 7-వ మైలు వరకు వెడల్పుచేయుటకు, బెజవాడలోని, బెజవాడ సర్కిలో సూపరింటెండింగు ఇంజనీరు గారిచే వారి ఆఫీసులో 14-10-46 తేది మధ్యాహ్నము 3 గంటలవరకు, సీలుచేయబడిన కండర్లు తీసుకొనబడును. హాజరైయున్న కండరుదార్లయొక్కగాని, వారిచే నియుక్తులైనవారి ఏజెంట్లయొక్కగాని సమక్షమున నాడే సాయంత్రము 3-30 గంటలకు కండర్లు తెరువబడును.

2. బెజవాడలోని సూపరింటెండింగు ఇంజనీరుగారి ఆఫీసువద్ద 20-9-46 తేది పిమ్మట ఆఫీసు రోజులలో ఉదయము 11 గంటలు, సాయంత్రము 5 గంటల మధ్య కండరుదార్లు కండరు డాక్యుమెంట్లను చూచుకొనవచ్చును. బాపట్ల, రొంపేరు స్పెషల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారిపేర ఏ గవర్నమెంటు ట్రెజరీలోనైనను సెట్టు 1-కి రూ 5/- చొప్పున చెల్లించి ఆ చలానాను దరఖాస్తుతో పంపినచో, షెడ్యూలుతో నున్న కండరు నోటీసు డూప్లికేటుగా కండరు ఫారము సప్లయి చేయబడును. ఏ పరిస్థితులలోనూ యీ సొమ్ము వాపసుచేయబడదు పైన చెప్పిన రీతిగా పొందబడిన నిర్ణీతఫారములలో మాత్రమే కండర్లు దాఖలుచేయవలెను.

(సం) యు. ఆనందరావు,
సూపరింటెండింగు ఇంజనీరు,
14-9-46. బెజవాడ సర్కిల్.

ప్రకటన

తెనాలి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో O. P. నెం 84 ఆఫ్ 1946.

పిటీషనరు: చిత్రపు వనపూర్ణచంద్రరావు.

పిటీషనరు, లేటు అబ్బూరి వెంకటసుబ్బారాయుడుగారు 29-8-32 తేదిన వ్రాయించి రిజిస్టరు చేయించిన వీలునామా మరతుల ప్రకారము సదరు వెంకటసుబ్బారాయుడుగారు తెనాలి డి॥ ము॥ కోర్టు ఘనులు O. S. నెం 809/34 దువ యల్లాప్రగడ కేరభట్ట్యు వగయిరాలమీద పొందిన డిక్రి బాకీ వసూలు పరుచుకొనుటకు Succession Certificate నిమిత్తము పై కోర్టులో అర్జీ దాఖలు చేసుకొన్నాడు. గనుక యీ సందర్భములో ఆక్షేపణలు కల వారందరు పైకోర్టులో 7—10—46 తేది ఉదయము హాజరయి ఆక్షేపణలు తెల్పుకోవలసినది. లేనియెడల వారి పరోక్షమందు పిటీషను అంగీకరించబడును.

శ్రీ దావులూరి భావనారాయణ పంతులుగారు,
పిటీషనరు తరపు అడ్వొకేటు.

నోటీసు

ది నేషనల్ స్టార్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
14, పింజలసుబ్రహ్మణ్యంరోడ్డు, త్యాగరాయనగర్, మద్రాసు.

ఇందుమూలమున తెలియపరచిన దేమనగా, 1938 ఇండియన్ యిన్యూరెన్సు ఆక్టులో 48-వ సెక్షను క్రింద నిబంధింపబడిన రీతిగా ఇద్దరు పాలిసీ హోల్డర్ల డైరెక్టర్లను ఎన్నుకొనుటకు, 1946 డిసెంబరు 21-వ తేదీ శనివారము సాయంకాలము 4 గంటలకు, మద్రాసు త్యాగరాయనగర్, 14, పింజలసుబ్రహ్మణ్యం రోడ్డు మీదనున్న కంపెనీ ప్రధానకార్యాలయములో, నేషనల్ స్టార్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్ వారి పట్టాదారుల సమావేశము జరుగును. కంపెనీవారిచే యివ్వబడి ఎన్నికకాటికి అరు నెలలకు తక్కువ గాకుండా తమ పేరున పట్టాలు అమలులో నున్న ఎల్లరు మాత్రమే ఎన్నికలలో వోటుచేయుటకు అర్హులు. సమావేశమునకు హాజరు కాగోరుచున్న ప్రతి పట్టాదారు అడ్మిషన్ సర్టిఫికేటుకొరకు కంపెనీవారికి 1946 అక్టోబరు 21-వ తేదీకి ముందుగా చేరునట్లు దరఖాస్తు పెట్టుకొనవలెను.

అర్హతకలిగి కంపెనీ డైరెక్టరు పదవి వహించుటకు సిద్ధముగా నున్నవారు, వారి దరఖాస్తులను రిజిష్టరు పోస్టుద్వారా 1946 అక్టోబరు 21-వ తేదీకి దాటకుండ, కంపెనీ ప్రధాన కార్యాలయమునకు చేరునట్లుగా పంపవలయును.

(డైరెక్టర్లబోర్డు అనుమతితో)
(సం.) టి. ఆర్. దేవరాజులు,
జనరల్ మేనేజరు.
మద్రాసు 12, సెప్టెంబరు 1946.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras.

ఆఫీసు పనివాళ్లు—అలసట పోగొట్టుకొనవలెను

వర్తకం కోసము వరుగులెత్తిన మంచి, కష్టతరమైనపని అన్నమాట. అందువల్ల అధికమైన మానసిక శారీరకశక్తి వ్యయమగును ఈ అధికబలము చేకూర్చు కొనటానికి, జీవసత్వములు నివ్వగలిగిన ఔషధం వారికి కావాలి. ఆ ఔషధము ప్రతి వైద్యుడూ 'వింకోలా' అనే జవాబిస్తాడు. S. T. V.

గాంధీ జోస్యులు

భవిష్యత్తు గురించి 5 ప్రశ్నలకు బదులు రు. 1-0-0 వి. పి. రు. 0-5-0. జయకేశరజి అద్భుత యంత్రం. రు. 3. [illegible] జీవిత కాలం ప్రయోజనాలు పొందవలెను. హనుమాన్ ఆశ్రమం, తిరుత్తణి M. S. M

HEART BRAND
READY MIXED PAINT

"షాలిమార్" బ్రాండు రెడి మిక్స్‌డు పెయింటు

మంచి కాలుదల నివ్వును. అరిపుడు గట్టిగా మిసి తళతళలాడు యుండును. ఎక్కువ ఆకర్షక పిలము, ఇంకను అందమైన అనేక ఇతర రంగులలో లభించును

Shalimar
PAINT, COLOUR & VARNISH CO., LTD.
POST BOX 136, MADRAS

పెయింటు,
[illegible]

3 SM-9

చిన్నవస్తువునుండి ఎక్కువ ఉపయోగమునుపొందుట



సమస్య:— తొమ్మిది అగ్గిపుల్లలతో 5 ముక్కోణములను ఏర్పరచుడు.

జవాబు:—



అగ్గిపుల్లలను పటములో తెలుపబడినట్లు ఏర్పరచుడు. గీతగీచిన పుల్లలచే ఐదవ ముక్కోణము కలుగును.

ప్రస్తుతమందు ధరలనుబట్టి, ఆహారము, బట్టలు, విద్య విషయములో ఏదో ఒక పద్ధతి ప్రకారము కాకుండ ఇష్టమువచ్చినట్లు ఖర్చుపెట్టుట మూలముగా కొద్ది ధనమునుండి ఎక్కువ లాభమునుపొందుట సాధ్యము కాదు. కుటుంబ ఆదాయవ్యయములను తారుమారుచేయు అవసర సందర్భములకుగాను ముందుగా ఎంగుకు ఏర్పాటు చేసికొనకూడదు? పట్టుదలతోను, క్రమముగాను దాచుకొన్నయెడల మీకు ఎప్పుడును కొంత నిలువధనము ఉండగలదు. ఈ దాచుకొన్న పైకముతో నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లను, స్టాంపులనుకొనుట ఉత్తమమైన పెట్టుబడిమార్గము.

నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లు

వీటివలన కలుగు ముఖ్యమైన లాభములు ఏవనగా:—

1. మీరు నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లను 5, 10, 50, 100, 500, 1000 లేక 5000 రూపాయలకు కొనవచ్చును.
2. ఒక కుటుంబములోని ప్రతి మనిషియు (ఈడు వచ్చిన మనిషి లేక మైనరు) 5,000 రూపాయల వరకు కొనవచ్చును. ఇద్దరు కలిసి 10,000 రూపాయల వరకు కొనవచ్చును.
3. 12 సంవత్సరములలో వీటి విలువ 100 కి 50 వంతులు పెరుగును. పెట్టుబడిచేయు ఒక్కొక్క రూపాయ, రూ 1-8-0 లు అగును. ఇది గవర్నమెంటు పత్రములమీద ఇవ్వబడు అత్యధిక వడ్డీ.
4. వచ్చే వడ్డీమీద ఇన్‌కంటాక్సు కట్టనవసరము లేదు.
5. 2 సంవత్సరములు దాటిన తరువాత వీటిని కొక్కముగనకు మార్చుకొనవచ్చును. (5 రూపాయల సర్టిఫికేట్ల విషయములో 18 మాసములు దాటిన చాలును)
6. కొద్ది మొత్తములను దాచుకోగలవారు 1 రూపాయకు, 8 అణాలకు లేక 4 అణాలకు సేవింగ్సు స్టాంపులను కొనవచ్చును. ఇట్లు కొనగా కొనగా, స్టాంపుల మొత్తము 5 రూపాయలైనపుడు, వాటికి బదులుగా ఒక సర్టిఫికేటును పుచ్చుకొనవచ్చును.
7. సర్టిఫికేట్లు, స్టాంపులుకూడ పోస్టాఫీసులలోగాని, గవర్నమెంటు వారిచే నియమింపబడిన అధికారము పొందిన ఏజెంట్ల వద్దగాని, సేవింగ్సు బ్యూరోలలోగాని దొరకును.

మీ సేవింగ్సు గ్రూపులో మీరు ఇప్పుడే చేరండి!